www.vishalabharati.com
epaper:vishalabharati.com


శుక్రవారం, హైదరాబాద్
08.03.2024
సంపుటి:2 సంచిక:144

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక




# కేంద్రంతో భేషజాలకు వెళ్లం

- బీఆర్ఎస్ గిల్లికజ్జాలతోనే అభివృద్ధికి ఆటంకం
- ప్రధాని మోడీ, మంత్రి రాజ్‌నాథ్ తో మాట్లాడితే అర్థమైంది
- కేంద్రంతో మాట్లాడితేనే 40 ఏండ్ల పెండింగ్ సమస్యలు క్లియర్
- ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ఉత్తర తెలంగాణ అభివృద్ధి
- శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దూరదృష్టితో నిర్ణయాలు తీసుకోవడం వల్లే నగరం అభివృద్ధి చెందిందని చెప్పారు. హైదరాబాద్ రామగుండం రాజీవ్ రహదారిలో పరేడ్ గ్రౌండ్ నుంచి తూముకుంట వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అల్వాల్ సమీపంలో సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్‌హయాంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని.. నగరంలో గంజాయి, పబ్బులు, డ్రగ్స్ వచ్చాయని విమర్శించారు. గత బీఆర్ఎస్‌ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రజల సమస్యలను పక్కన పెట్టిందని



..మిగతా 2 లో



# మల్లారెడ్డి అల్లుడి కాలేజీ బిల్డింగ్స్ కూల్చివేత

- సీఎం ప్రసన్నం కోసం మల్లారెడ్డి ఎదురుచూపులు?
- ప్రభుత్వ సలహాదారును కలిసిన మాజీ మంత్రి
- నేడో రేపో పార్టీ మారుతారని విపరీతంగా ట్రోల్స్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి చెందిన కాలేజీ బిల్డింగ్స్‌ను కూల్చివేశారు. చిన్న దామర చెరువు కబ్జా చేసి భవనాలు నిర్మించారన్న ఆరోపణల నేపథ్యంలో మున్సిపల్ అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్ శివారు దుండిగల్‌లో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, మాల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కాలేజీలకు చెందిన భవనాలను అధికారులు కూల్చివేశారు. దుండిగల్‌లోని చిన్న దామరచెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి చెందిన మర్రి లక్ష్మారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలోని ఏరోనాటికల్ (ఎమ్ఎల్ఆర్ఐటీ ), ఎంఎల్ఆర్ఐటీఎం (ఎమ్ఎల్ఆర్ఐటీఎం ) కాలేజీలకు సంబంధించిన రెండు శాశ్వత భవనాలు, 6 తాత్కాలిక షెడ్లను కూల్చివేశారు. చిన్న దామర చెరువు ఆక్రమించి పార్కింగ్ కోసం రోడ్లు, భవనాలు నిర్మించినట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు గతంలో గుర్తించారు. ఈ మేరకు వారం కింద యాజమాన్యానికి నోటీసులిచ్చారు. తాజాగా మేడ్చల్ కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు శాఖల

..మిగతా 2 లో



# ఈ నెల15 నుంచి ఒంటి పూట బడులు

- తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో మధ్యాహ్నం క్లాసులు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

రోజు రోజుకు ఎండ తీవ్రత ఎక్కువవుతోంది. ఇప్పటికే అధిక ఉష్ణోగ్రత్తలతో ప్రజలు విలవిలలాడుతున్నారు. ఉదయం 10 గంటలు దాటితే బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతోంది. తీవ్రమైన ఎండలకు తోడు ఉక్కపోత వేధిస్తోంది. ఎండలకు తాళలేక స్టూడెంట్లు ఇబ్బందులు పడతున్నారు. ఈ నేపథ్యంలో

..మిగతా 2 లో



# రేవంత్.. ఎందుకంత ఫ్రస్టేషన్

- మానవబాంబులు నీ పక్కనే ఉన్నారు
- నీకెప్పుడూ లంకెబిందెలు, జేబులు కత్తెర్ల గొడవేనా?
- నువ్వు పదేండ్లు పవర్ లో ఉండాలి
- 420 హామీలు అమలు చేస్తుంటే మేం చూడాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్ రెడ్డి కి మానవబాంబులు పక్కలోనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలు అంటించారు. ఖమ్మం, మెదక్ జిల్లాలో ఉన్న మానవబాంబులే ఆయనను ఖతం పట్టిస్తారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఐదేండ్లు అధికారంలో ఉంటే చూడాలని తాము భావిస్తున్నామన్నారు. ఆయన 420 హామీలు ఎలా అమలు చేస్తారో

..మిగతా 2 లో



# నా రాష్ట్రంలో మహిళలు సేఫ్

- మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు మోడీ ఎక్కడున్నారు?
- బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

..మిగతా 2 లో



# కేంద్రంతో భేషజాలకు వెళ్లం

మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్టు చెప్పారు. ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో మాట్లాడిన తర్వాత గత ప్రభుత్వ వైఫల్యం తన దృష్టికి వచ్చిందన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సూచించారు. 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు ప్రస్తుతం మోక్షం లభించిందదని, ఈ కారిడార్‌తో ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. "ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంతో భేషజాలకు వెళ్లం. రెండో దశలో 75కి.మీ మెట్రో విస్తరణ చేపట్టబోతున్నాం. నగర అభివృద్ధి కోసం ధర్నా చౌక్‌లో బీఆర్ఎస్ ధర్నా చేపట్టాలి. దానికి కాంగ్రెస్ పూర్తిగా సహకరిస్తుంది. ఎంపీగా ఉన్న సమయంలో రాజీవ్ ఎలివేటెడ్ కారిడార్ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లా. గత ప్రభుత్వానికి కేంద్రంతో వివాదం వల్ల ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**విద్యపై చేసేది ఖర్చుకాదు.. పెట్టుబడి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ - డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బంజారా హిల్స్ లోనిర్మించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ను గురువారం ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని అన్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు విడి విడిగా ఉండేవని, దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు . ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చెరిపేయాలనుకుంటున్నామని, పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ లో శంకుస్థాపన చేసామన్నారు. అంతేకాకుండా..'చదువుమీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని అన్నారు. చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుతోనే గుర్తింపు, గౌరవం వచ్చాయన్నారు.. లోక్‌సభ స్పీకర్‌గా తెలంగాణ బిల్లుకు ఆమోదించింది జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమారి అని, తెలంగాణ రాష్ట్రమంతా ఆమెను ఎప్పుడూ గుర్తు చేసుకుంటుందని అన్నారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని, .. ఒకసారి దొరల చేతిలో ఉంటే.. ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుందని అన్నారు. . దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా ఇవాళ అసెంబ్లీలో స్పీకర్ స్థానంలో ఉన్న గడ్డం ప్రసాద్ ని అధ్యక్షా అని పిలవాల్సిందేనని అన్నారు. కొందరు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారని,. . . అసలు ఆ ప్రశ్నించే హక్కును, అధికారాన్ని కల్పించింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు రేవంత్ .

# రేవంత్.. ఎందుకంత ఫ్రస్టేషన్

మొదటిపేజీ తరువాయి

చూడాలని ఉందన్నారు. రేవంత్ రెడ్డి బీపీ పెంచుకొని ఆగమాగం కావొద్దని సూచించారు. గురువారం కరీంనగర్ లో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నిన్న గాక మొన్న మోదీ తెలంగాణకు వచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మరోచోట పర్యటించి, ఒకట్రెండు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. ఆ సందర్భంగా రేవంత్ మాట్లాడిన మాటలు, నిన్న కూడా పాలమూరులో మాట్లాడిన మాటలు వినే ఉంటారు. మూడు నెలలుగా ఆయన మాటలు గమనిస్తూనే ఉన్నారు. ఆవేశంతో ఊగిపోతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండి ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా. పిచ్చిపచ్చిగా మాట్లాడితే.. గొంతు కొస్తా.. కడుపు చింపుతా.. మీ పేగులు మెడల వేసుకొని తిరుగుతా.. మా ప్రభుత్వాన్ని ఏమన్న జేస్తే మానవ బాంబులైతాం అని రేవంత్ అంటున్నారు. ఆయన మాటలు వింటుంటే చాలా విచిత్రంగా అనిపిస్తుంది. జేబుల్లో కత్తెర్లు పెట్టుకుని.. జేబు దొంగలు తిరుగుతరు. కానీ ఆయన జేబుల కత్తెర్లు పెట్టుకుని తిరగడం ఏంటో అర్థం కావడం లేదు. అలాంటోడు మన ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు. గతంలోనూ సెక్రటేరియట్ లో మాట్లాడుతూ.. ఇక్కడ లంకె బిందెలు ఉన్నాయనుకొని వచ్చాను అని రేవంత్ అన్నారు. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు. ఈ లంకె బిందెల కథ, జేబుల కత్తెర్ల కథ అర్థం కావడం లేదు. నీ పక్కనే నల్లగొండ బాంబు, ఖమ్మం మానవ బాంబులు ఉన్నాయి. వాళ్లే నిన్ను ఖతం చేస్తారు. మేం ఏం చేయం. నీవు ఐదేండ్లు ఉండాలి.. నీవు ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలకు కూడా తెలియాలి ఎవరు గాడిదనో.. ఎవరు గుర్రమో.. రేవంత్ పాలన చూసిన తర్వాతనే మన నాయకుడి(కేసీఆర్) గొప్పతనం, ఆ విలువ ఏందో తెలుస్తది. బీపీ పెంచుకుని ఆగమాగం కాకు.. బీపీ గోలి వేసుకుని హాయిగా కూర్చో అని రేవంత్‌కు సూచించారు. నీకు ప్రమాదం కాంగ్రెస్ నాయకులతోనే. హామీలు అమలు చేయకపోతే వెంబడపడుతాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ తేల్చిచెప్పారు. 'ఈ నెల 12వ తేదీన కేసీఆర్ తిరిగి జంగ్ సైరన్ ఊదడానికి, కదన భేరీ మోగించడానికి మన కరీంనగర్‌కే వస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఆ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి. కేసీఆర్‌కు కరీంనగర్ అంటే సెంటిమెంట్. ఇక్కడ ఏ కార్యక్రమం ప్రారంభించిన విజయవంతం అవుతుందని నమ్మకం. ఆ రోజు ఆంధ్రా పాలన మీద సింహంలాగా కేసీఆర్ గర్జించారు. ఈ రోజు అబద్ధాల రేవంత్ రెడ్డి పాలన మీద కదన భేరీ మోగించడానికి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. 2001, మే 17న కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కాలేజీ మైదానంలో సింహ గర్జన నిర్వహించుకున్నాం.' అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

# మల్లారెడ్డి అల్లుడి కాలేజీ బిల్డింగ్స్ కూల్చివేత

మొదటిపేజీ తరువాయి

ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ క్రమంలో దీన్ని అడ్డుకునేందుకు కొంత మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. వారికి అధికారులు సర్దిచెప్పి, అనంతరం భవనాల కూల్చివేతను కొనసాగించారు.

సీఎం సలహాదారుని కలిసిన మాజీ మంత్రి మల్లారెడ్డి కాలేజీ భవనాల కూల్చివేత విషయంలో.. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డితో కలిసి మాజీ మంత్రి మల్లారెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిశారు. కూల్చివేతలు జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి సీఎం సలహాదారుడిని కలవడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవలే మాజీ మంత్రి మల్లారెడ్డికి చెందిన కాలేజీ రోడ్డును అధికారులు తొలగించిన విషయం తెలిసిందే. హెచ్ఎండీఏ లే అవుట్‌లో 2500 గజాల స్థలాన్ని మల్లారెడ్డి ఆక్రమించి ఆయన కాలేజీ కోసం రోడ్డు వేసుకున్నట్లు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతంలో మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అప్పట్లో అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై దృష్టి సారించారు. హెచ్ఎండీఏ లేఅవుట్లో అక్రమంగా ఏర్పాటు చేసిన రోడ్డును తొలగించాలని సంబంధిత అధికారులుకు మేడ్చల్ కలెక్టర్ ఆదేశించారు. దీంతో మల్లారెడ్డి కాలేజీ కోసం వేసిన రోడ్డును అధికారులు తొలగించేశారు.



# ఈ నెల15 నుంచి ఒంటి పూట బడులు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త తెలిపింది. అత్యధిక ఉష్ణోగ్రత్తలు నమోదవుతుండడంతో విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో కీలకమైన బోర్డు పరీక్షలు జరుగుతుండడంతో పాటు ఎండల ప్రభావంతో ఒంటి పూట బడులు కొనసాగించాలని ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. మార్చి 15 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఒంటిపూట బడులు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 15వ తేదీ నుంచి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ స్కూళ్లు ఏప్రిల్ 23 వరకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశించింది.

**ఉదయం 8 గంటల నుంచి..**

ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. అయితే టెన్త్‌క్లాస్ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో మధ్యాహ్నం క్లాసులు నిర్వహిస్తారు. వీరికి ఫస్ట్ మధ్యాహ్నం భోజనం అందజేసి ఆ తర్వాత క్లాసులు కొనసాగిస్తారు. టెన్త్ పరీక్షలు ముగిసిన తర్వాత మళ్లీ ఉదయం పూటే ఆయా బడులు నడుస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లకు ఒంటి పూట బడుల తేదీలపై త్వరలోనే ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# ఆరు రోజుల్లో.. 76 వేల 'ధరణి' దరఖాస్తుల పరిష్కారం



- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- స్పెషల్ డ్రైవ్ తో కొలిక్కి వస్తున్న భూసమస్యలు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

'ధరణి' సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని ఆక్షేపించారు. 2,46,536 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా.. వాటి పరిష్కారం కోసం ఈ నెల 1 నుంచి తహసీల్దార్ స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలో 76,382 దరఖాస్తులు పరిష్కరించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు.

రోజుకు 15వేలకు పైగా దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా పెండింగ్ మ్యుటేషన్‌కు సంబంధించి 15,070 దరఖాస్తులకు 5,471 పరిష్కరించామని వివరించారు. గ్రీవెన్స్ ఆఫ్ ల్యాండ్ మ్యాటర్ 40,605 దరఖాస్తులకు గాను 17,372, పాస్ బుక్ డేటా కలెక్షన్ కు సంబంధించి 1,01,132 దరఖాస్తులకు గాను 27,047 పరిష్కరించామని చెప్పారు. కోర్టు కేసులకు సంబంధించి 27,672 దరఖాస్తులకు గాను 9,883 పరిష్కరించామన్నారు.

**రెవెన్యూ సిబ్బంది కి అభినందనలు**

ఇప్పటివరకు జరిగిన ప్రక్రియలో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసి దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా పెండింగ్ లో ఉన్న భూసమస్యలను అధికారుల సిబ్బంది పరిష్కరించడంపట్ల మంత్రిగారు వారికి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని మంత్రి ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీల నియామకంలో ప్రభుత్వానికి చుక్కెదురు

- కోదండరాం, అలీఖాన్‌ల నియామకాలపై గెజిట్ కొట్టివేత
- కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ తిరస్కరించకూడదన్న హైకోర్టు
- ప్రభుత్వం పున:సమీక్షించుకోవాలని ఆదేశం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వానికి చుక్కెదురైంది. కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల నియామకాలపై తెలంగాణ సర్కార్ ఇచ్చిన గెజిట్‌ను హైకోర్టు కొట్టివేసింది. మంత్రిమండలి నిర్ణయానికి గవర్నర్ కట్టుబడి ఉండాలని న్యాయస్థానం సూచించింది. గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరం తెలిపింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం పున: సమీక్షించుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా తిరిగి పంపించాల్సిందని న్యాయస్థానం అభిప్రాయం వ్యక్తం చేసింది. కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించడంపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పలు దఫాలుగా విచారణ అనంతరం హైకోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల నియామకానికి తమిళిసై సౌందర రాజన్ అంగీకరించారు. వీరిద్దరి పేర్లను ప్రభుత్వం గవర్నర్‌కు సిఫార్సు చేయగా, ఆమె ఆమోదం తెలిపారు. అయితే మరోవైపు గత బీఆర్ఎస్ సర్కార్ 2023 జులై 31న దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణల పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా సిఫారసు చేస్తూ గవర్నర్‌కు పంపింది. 2023 సెప్టెంబర్ 25న ఈ ఇద్దరి పేర్లను తమిళిసై తిరస్కరించారు. నిబంధనల మేరకు వీరిద్దరి పేర్లను ఆమోదించలేమని తమిళిసై అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు.

ఈ క్రమంలోనే గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలు హైకోర్టులో పిటిషన్ వేశారు. గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు తెలిపారు. బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అనంతరం రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్‌లను తెలంగాణ సర్కార్ సిఫార్సు చేసి గవర్నర్ వద్దకు పంపింది.

**మండలికి నామినేట్ చేయండి**

**– గవర్నర్‌కు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ విజ్ఞప్తి**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాజ్యాంగ బద్దంగా గత మంత్రివర్గం చేసిన సిఫార్సు ప్రకారం తమను శాసనమండలికి నామినేట్ చేయాలని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ కోరారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల విషయంలో హైకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును స్వాగతిస్తున్నట్లు



వారు తెలిపారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో చిత్తశుద్ధితో కూడిన తమ పోరాటం, త్యాగం, సేవలను గుర్తించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగంలోని 171(5) ఆర్టికల్ ప్రకారం తమకు సరిపడా అర్హతలు ఉన్నాయన్న ఇరువురు నేతలు సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన తమ లాంటి వారికి శాసన వ్యవస్థలో ప్రాతినిధ్యం వహించే అవకాశాలు చాలా అరుదుగా ఉంటాయని అన్నారు. ప్రస్తుత సందర్భం మరింత ప్రత్యేకమైనదని పేర్కొన్నారు.




# ఓటమి శాశ్వతం కాదు

- ఈ విషయం కార్యకర్తలు గుర్తించుకోవాలి
- కాంగ్రెస్ కు ఓటేస్తే మోరిలో వేసినట్టే
- అమరుల స్థూపం దగ్గర రేవంత్ రెండు పూలైనా పెట్టడా?
- జై తెలంగాణ అని నినదించాడా?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రజాస్వామ్యంలో విజయాలు, పరాజయాలు.. పాలక పక్ష పాత్ర, ప్రతిపక్ష పాత్రలు ఉంటాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. గురువారం నారాయణ్‌ఖేడ్ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటు నారాయణ్ ఖేడ్‌లో అటు రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయాన్నికొద్ది తేడాతో మిస్ అయ్యామని చెప్పారు. అధికారం శాశ్వతం కానట్టే ఓటమి కూడా శాశ్వతం కాదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కార్యకర్తలు ప్రతి నిత్యం మదిలో ఉంచుకోవాలని సూచించారు. నారాయణ్ ఖేడ్‌లో కాంగ్రెస్ హయాంలో ఏం పనులు జరిగాయో పదేళ్ల బీఆర్ఎస్ శాసన సభ్యుడిగా ఉండి ఏ పనులు చేశారో మీరు చూశారు. నారాయణ్ ఖేడ్ ను నిజాయితీగా నిబద్ధతగా అభివృద్ధి చేశామన్నారు. నీళ్లు లేని చోట నీళ్లిచ్చాం. కరెంటు లేని చోటుకు కరెంటు ..రోడ్లు బాగు చేసుకున్నాం. ప్రజలకు మన కష్టం విలువ ముమ్ముందు తెలుస్తుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మోరీలో వేసినట్టే. బీఆర్ఎస్ గెలవాలె. తెలంగాణ నిలవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నడు పాల్గొనని, జై తెలంగాణ అనని, అమరుల స్థూపం దగ్గర రెండు పువ్వులు కూడా పెట్టని రేవంత్‌కు రాష్ట్ర ప్రజలపై ప్రేమ ఎలా ఉంటుంది? బీఆర్ఎస్ పాలనను, కాంగ్రెస్ మోసాలను దావత్‌లో, పెళ్లిలో, రచ్చబండలో అన్ని చోట్లా చర్చించండి. ఆలోచించి ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



# నా రాష్ట్రంలో మహిళలు సేఫ్

- మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు మోడీ ఎక్కడున్నారు?
- రిటైర్డ్ న్యాయమూర్తి బీజేపీలో చేరారంటే ..
- ఇంక న్యాయమెక్కడుంది?
- బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ మహిళలతో కలిసి కోల్‌కతాలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. టీఎంసీ నేతల లైంగిక దాడుల ఆరోపణలతో రగులుతున్న సందేశ్‌ఖాలీ దీవికి చెందిన మహిళలు కూడా ఇందులో పాల్గొన్నారు. 'మహిళల హక్కులు, మా నిబద్ధత' అన్న నినాదంతో సాగిన ఈ ర్యాలీలో బీజేపీతోపాటు ప్రధాని మోదీని మమతా బెనర్జీ విమర్శించారు. బెంగాల్‌లో మహిళలను హింసిస్తున్నట్లు బీజేపీ నేతలు ఆరోపించడాన్ని ఖండించారు. బెంగాల్‌లోనే మహిళలు అత్యంత సురక్షితమని, దీనిని తాను నిరూపించగలనని సవాల్ చేశారు.కాగా, ప్రధాని మోదీ పేరు ప్రస్తావించకుండా పరోక్షంగా ఆయనపై మమతా బెనర్జీ మండిపడ్డారు. 'మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు, హత్రాస్‌లో ఒక మహిళపై అత్యాచారం చేసి, ఆమె మృతదేహాన్ని బలవంతంగా దహనం చేసినప్పుడు, ఆయన (మోదీ) ఎక్కడ ఉన్నారు?' అని ప్రశ్నించారు. బిల్కిస్ (బానో)ను మీరు మరిచిపోయారా? అని నిలదీశారు. మరోవైపు కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యాయ బీజేపీలో చేరడంపై మమతా బెనర్జీ స్పందించారు. 'ఒక బీజేపీ బాబు గద్దె మీద కూర్చున్నాడు. ఆయన ఇప్పుడు బీజేపీలో చేరాడు. మీరు వారి నుంచి న్యాయం ఎలా ఆశిస్తారు?' అని ఎద్దేవా చేశారు. కాగా, మార్చి 8న శివరాత్రితోపాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నన్ను తిట్టండి.. పార్టీని కాదు..

- రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్‌తో పొత్తు
- గెలుపు వ్యూహాలు మార్చుకోవడం కామన్
- కేసీఆర్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు
- సాధికారత, రక్షణ, భవిష్యత్ లక్ష్యాల దిశగా అడుగులు
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవడం కోసం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ, బీఆర్ఎస్ కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాయని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రాత్మక కూటమి ఏర్పాటునకు అనుమతించిన ఉక్కు మహిళ బెహన్‌జీ మాయావతి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో రాజ్యాంగం, లౌకికత్వానికి పొంచి ఉన్న పెను ముప్పు దృష్టిలో ఉంచుకొని బహుజన సాధికారత రక్షణ భవిష్యత్‌లాంటి లక్ష్యాల దిశగా అడుగులు వేస్తున్నామని ప్రకటించారు. ఈ మేరకు తాజా రాజకీయ పరిస్థితులపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు.

పార్టీలు తమ తమ సిద్ధాంతాలు, బలాలు, బలహీనతలు దృష్టిలో ఉంచుకొని రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా విజయం కోసం వ్యూహాలు మార్చుకోవడం సర్వసాధారణమని ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలు, ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు తమ ప్రస్థానంలో ఎక్కడో ఒకచోట పొత్తులతో రాజకీయంగా ఎదిగినవేనని ప్రస్తావించారు. దురదృష్టవశాత్తు కొందరికి ఇవి కనిపించడం లేదన్నారు. గతంలో ఇలాంటివి జరిగినప్పుడు ఎప్పుడూ మాట్లాడని వీళ్లు, కేవలం బీఆర్ఎస్ బీఎస్పీ కూటమిని నిందించడం హాస్యాస్పదంగా ఉందని హితవు పలికారు.

ఎన్నికల్లో పట్టుమని పది ఓట్లు రాని వాళ్లు, అంబేద్కర్, పూలే, కాన్షీరాం ఫొటోలు పెట్టుకుని ప్రజల దగ్గరికి వెళ్లే ధైర్యం లేని, వాళ్ల కోసం పోరాటం చేయలేని పిరికి పందలకు తమ నిర్ణయాన్ని విమర్శించే అర్హత లేదని ఆక్షేపించారు. చివరిగా ఈ నిర్ణయం సరైందో కాదో చరిత్రే సమాధానం చెబుతుందని, తనతో పాటు చాలా రోజులు ప్రయాణించిన వెంకటేశ్ చౌహాన్, పిల్లుట్ల శ్రీను లాంటి కొంతమంది తమ్ముళ్లు వ్యక్తిగత కారణాలతో పార్టీ వీడారని గుర్తు చేశారు. ఈ క్రమంలో నే వ్యక్తిగతంగా లాభం జరుగుతుందనుకుంటే తనను విమర్శించినా సమస్యేం లేదని, తల్లి లాంటి పార్టీని కాదని స్పష్టం చేశారు. దాని వెనక ఎంతో మంది మహనీయుల త్యాగం ఉందని గుర్తు చేశారు. నాతో పాటు చాలా రోజులు ప్రయాణించిన కొంతమంది తమ్ముళ్లు వ్యక్తిగత కారణాలతో పార్టీ వీడారు. మీకందరికీ ఓ సలహా. మీకు వ్యక్తిగతంగా లాభం జరుగుతుందనుకుంటే నన్ను వ్యక్తిగతంగా విమర్శించండి. సమస్యేం లేదు. తల్లి లాంటి మన పార్టీని కాదు. దాని వెనక ఎంతో మంది మహనీయుల త్యాగం ఉంది. మీ నిస్సహాయత నేను అర్థం చేసుకోగలను. మీరు నాతో పంచుకున్న అనేక విషయాలు నా గుండెలోనే దాచుకుంటా. మిమ్మల్ని, మన సమాజాన్ని ఈ స్థితికి తీసుకొచ్చిన శక్తులపై నిరంతరం మొండిగా పోరాడుతూనే ఉంటా. అని ప్రవీణ్ కుమార్ అన్నారు.

# సీఎం అన్న.. తిరుపతి రెడ్డికి గుండెపోటు..

- మెడికవర్ ఆస్పత్రికి తరలింపు
- ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్న డాక్టర్లు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. ఉన్నట్టుండి ఒక్కసారిగా ఛాతీలో నొప్పి రావడంతో పాటు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది తలెత్తడంలో హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. దీంతో వైద్యులు సకాలంలో చికిత్స అందించడంతో తిరుపతి రెడ్డి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని బంధువులు చెప్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న ఎనుముల తిరుపతి రెడ్డికి గురువారం సాయంత్రం గుండెపోటు వచ్చింది. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది తలెత్తగా.. ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన మాదాపూర్ మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి సకాలంలో తీసుకెళ్లటంతో.. వైద్యులు వెంటనే చికిత్స అందించారు. ప్రస్తుతం తిరుపతి రెడ్డి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని బంధువులు వెల్లడించారు. మెడికవర్‌లో చికిత్స పొందుతున్న తన సోదరుడు సీఎం రేవంత్ రెడ్డి మరో సోదరుడు కొండల్ రెడ్డి పరామర్శించారు.

తిరుపతి రెడ్డి.. ఫ్యామిలీ బిజినెస్ చూసుకుంటున్నారు. అయితే.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి విజయం



సాధించడంలో తిరుపతి రెడ్డి పాత్ర చాలా కీలకమని పార్టీ శ్రేణులు చెప్తున్నాయి. కాగా.. ఆయనకు నియోజకవర్గంలో యువత నుంచి మంచి ఫాలోయింగే ఉండగా.. ఆ మధ్య ఫ్లెక్సీలు కూడా వెలిశాయి. ఈ ఎంపీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేయనున్నారని వార్తలు ప్రచారం జరిగాయి. అయితే.. మహబూబ్‌నగర్ నుంచి చల్లా వంశీ చంద్ రెడ్డిని అభ్యర్థిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంతేకాకుండా.. పలు సందర్భాల్లోనూ తన కుటుంబం నుంచి ఎవ్వరూ ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయటం లేదని క్లారిటీ కూడా ఇచ్చారు.

# గుడ్ న్యూస్.. ఒక్కొక్కరికి రూ.18,750

- మహిళల అకౌంట్‌లలోకి డబ్బులు
- అనకాపల్లి జిల్లాలో సీఎం షెడ్యూల్ ఇలా
- వరుసగా నాలుగో విడత చేయూత నిధులు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మహిళలకు సంబంధించిన మరో పథకానికి సంబంధించిన డబ్బుల్ని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విడుదల చేయనున్నారు. గురువారం (మార్చి 07న) అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. వైఎస్సార్ చేయూత నాలుగో విడత నిధులను సీఎం విడుదల చేయనున్నారు.సీఎం ప్రత్యేక విమానంలో ఉదయం 10.20 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వస్తారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.45 గంటలకు కశింకోట మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. స్థానిక ప్రజాప్రతినిధులతో 10 నిమిషాల పాటు ముచ్చటిస్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన ప్రయాణించి 11.15 గంటలకు పిసినికాడ వద్ద గల సభావేదిక వద్దకు చేరుకుంటారు.11.20 గంటలకు వేదికపై మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తారు. 11.40 గంటల నుంచి 12.40 గంటల వరకు గంట పాటు సీఎం ప్రసంగిస్తారు. అనంతరం వైఎస్సార్ చేయూత చివరి విడత నిధుల పంపిణీని బటన్ నొక్కి ప్రారంభిస్తారు. మహిళామార్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ప్రదానం చేస్తారు. మధ్యాహ్నం 12.55 గంటలకు బయలుదేరి కశింకోటలో హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. గంటసేపు ప్రజాప్రతినిధులతో ముచ్చటించిన అనంతరం 2.10 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 2.35 గంటలకు విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు తిరుగుపయనమవుతారు. వైఎస్సార్ చేయూత పథకంలో లబ్ధిదారులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏడాదికి రూ.18,750 ఇస్తున్నారు. ఇప్పటికే మూడు విడతలుగా నిధులు విడుదల చేయగా.. ఇప్పుడు చివరి విడత నిధులను జమ చేస్తున్నారు. ఈ చేయూత పథకం కింద మొత్తం 31 లక్షల 23 వేల 466 మంది మహిళలు లబ్ధిదారులుగా ఉండగా.. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా రూ.14, 129 కోట్లు అందించారు.

# టీడీపీ-జనసేన మేనిఫెస్టో విడుదలకు ముహూర్తం ఫిక్స్

- టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల
- ముహూర్తం ఫిక్స్ చేసిన ఇరు పార్టీల నేతలు
- చిలకలూరిపేట సభలోనే విడుదల చేస్తారు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీజనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేసేందుకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈనెల 17న చిలకలూరిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటిస్తామని.. ఈ సభ ద్వారా భవిష్యత్తు కార్యాచరణను వెల్లడిస్తామన్నారు ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్‌లు మీడియా సమావేశం నిర్వహించారు. టీడీపీజనసేన అభ్యర్థులను ప్రకటించాక వైఎస్సార్‌సీపీ వణికిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని జగన్ దారుణమైన పరిస్థితులకు తీసుకెళ్లారని.. టీడీపీజనసేన నేతలపై పోలీసుల వేధింపులు మానుకోవాలన్నారు. వారి తీరు మారకుంటే న్యాయపరంగా ముందుకెళ్తామన్నారు. ఆ వేధింపుల నుంచి పార్టీ శ్రేణుల్ని కాపాడేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్‌ను (73062 99999) ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చిలకలూరిపేటలో జరిగే సభకు బస్సులు కేటాయించాలని ఆర్టీసీ ఎండీని డిమాండ్ చేశారు అచ్చెన్నాయుడు. సభకు బస్సులు కావాలని ఈ రోజు లెటర్ పెడుతున్నామని.. ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గతంలో ఎప్పుడూ ఇలా అధికారులు వ్యవహరించలేదని.. ఏ రాజకీయ పార్టీ సభా నిర్వహించిన బస్సులు ఇచ్చేవారన్నారు. ఇప్పుడు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అచ్చెన్న మండిపడ్డారు. ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని.. రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ జన సేన పొత్తు అన్నారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత రెండు పార్టీల మధ్య తగాదాలు పెట్టాలని వైఎస్సార్‌సీపీ ఎన్నో ప్రయత్నాలు చేసిందని మండిపడ్డారు. చరిత్ర సృష్టించేలా 10 లక్షల మందితో సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో పనిచేసేవారికి పోలీసులు ఫోన్‌లు చేసి బెదిరిస్తున్నారన్నారు. 'మీ మీద కేసులు పెడుతున్నాను.. పోలీస్ స్టేషన్‌కు రమ్మని బెదిరిస్తున్నారు' అని.. టీడీపీ, జనసేన కార్యకర్తలు ఎవరు స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. అందరూ నిర్భయంగా ఉండాలన్నారు. పోలీసుల తీరుపై అవసరం అయితే న్యాయపరంగా ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. టీడీపీ, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు.. ఎవరికైనా ఇబ్బంది ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.



# మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్

- వెల్లడించిన మాజీ మంత్రి పేర్ని నాని
- చంద్రశేఖర్ ప్రముఖ వైద్యులు
- చంద్రశేఖర్ తండ్రి ప్రముఖ రాజకీయ నేత

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన వ్యూహం మార్చింది. అనూహ్యంగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ పేరును ప్రకటించింది. ఈ విషయాన్ని మచిలీపట్నం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని స్వయంగా వెల్లడించడం విశేషం. బందరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయాలని సింహాద్రి చంద్రశేఖర్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోరారని, పోటీ చేసేందుకు ఆయన అంగీకరించారని గురువారం పేర్ని నాని చెప్పారు. వైద్యుడిగా చంద్రశేఖర్ చాలా సేవ చేశారని, మంచి పేరు తెచ్చుకున్నారని.. మచిలీపట్నం ప్రాంతానికి బాగా సుపరిచితులని ఆయన అన్నారు. వాస్తవానికి మచిలీపట్నం స్థానం నుంచి పేర్ని నాని పోటీ చేస్తారని తొలుత ప్రచారం జరిగింది. అయితే, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌ను మచిలీపట్నం పార్లమెంట్ స్థానం ఇంఛార్జిగా ప్రకటించారు. సింహాద్రి చంద్రశేఖర్‌ను అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జిగా ప్రకటించారు. కానీ, అవనిగడ్డ ఇన్‌ఛార్జి బాధ్యతలను తన కుమారుడు రామ్ చరణ్‌కు ఇవ్వాలని సీఎం జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు చంద్రశేఖర్. ఆయన కోరిక మేరకు మార్పు చేయాలని సూచించిన సీఎం జగన్.. అదే సమయంలో మచిలీపట్నం స్థానం నుంచి ఎంపీగా పోటీ చేయాలని చంద్రశేఖర్‌ను కోరారు. అందుకు ఆయన అంగీకరించడంతో తాజాగా అధికారిక ప్రకటన చేశారు. హైదరాబాద్‌లో డాక్టర్‌గా పనిచేసిన సింహాద్రి చంద్రశేఖర్‌కు క్యాన్సర్ స్పెషలిస్టుగా మంచి గుర్తింపు ఉంది. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం కూడా ఉంది. చంద్రశేఖర్ తండ్రి సింహాద్రి సత్యనారాయణ రావు 1985 నుంచి 1999 మధ్య వరుసగా 3 సార్లు అవనిగడ్డ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా పనిచేశారు.

# ఇవే నాకు చివరి ఎన్నికలు : కొడాలి నాని

- నా రాజకీయ వారసుడు అతడే
- 58 ఏళ్ల వయసులో పాలిటిక్స్ వద్దు
- నా తమ్ముడి కుమారులే నా వారసులు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** గుడివాడ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికలే తనకు చివరివి అని స్పష్టం చేశారు. 2029 ఎన్నికలకు తాను పోటీ చేయనని స్పష్టం చేశారు. ప్రస్తుతం తన వయసు 53 ఏళ్లు అని.. మరో 5 ఏళ్ల తర్వాత 58 ఏళ్లు అవుతాయని.. ఆ వయసులో మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేనని కొడాలి నాని వెల్లడించారు. ఇక తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని స్పష్టం చేశారు. తన కుమార్తెలకు రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి లేదని కొడాలి నాని తెలిపారు. ఆసక్తి ఉంటే తన తమ్ముడి కుమారుడు రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. అంటే కొడాలి నాని రాజకీయ వారసుడు తమ్ముని కుమారుడేనని ఆయన సన్నిహిత వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం 53 ఏళ్లు ఉన్న తాను ఈ ఎన్నికల్లో గెలిస్తే.. మరో 5 ఏళ్ల వరకు 58 ఏళ్లు వస్తాయని.. అప్పుడు మళ్లీ పోటీలో ఉండలేనని స్పష్టం చేశారు. గుడివాడ నుంచి వైసీపీ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన కొడాలి నాని.. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఇక ఈసారి గుడివాడ టికెట్ కొడాలి నానికి కాకుండా మండలి హనుమంతరావుకు ఇస్తారని నియోజకవర్గంలో జోరుగా చర్చ జరుగుతోంది. కొడాలి నానికి వ్యతిరేకంగా ఉన్న వైసీపీ కార్యకర్తలు, నేతలు.. ఈసారి గుడివాడ టికెట్ మండలి హనుమంతరావుకే అని చర్చించుకుంటున్నారు. ఈ సందర్భాంగా మండలి హనుమంత రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ గుడివాడ పట్టణంలో భారీ ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక ఈ ఎన్నికల్లో చంద్రబాబు అండ్ కో ను ఆంధ్రప్రదేశ్ ప్రజలు గోతిలో పాతిపెడతారని కొడాలి నాని అన్నారు. సీనియర్ ఎన్టీఆర్, జూనియర్ ఎన్టీఆర్‌ను అభిమానించే ప్రతీ ఒక్కరు.. చంద్రబాబు అండ్ కోకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈసారి లోకేశ్‌ను గెలిపిస్తే.. గతంలో సీనియర్ ఎన్టీఆర్‌ను పార్టీ నుంచి గెంటేసి చంద్రబాబునాయుడు టీడీపీని ఆక్రమించినట్లు.. జూనియర్ ఎన్టీఆర్‌ను వెళ్లగొట్టి లోకేశ్ ఆక్రమించుకుంటారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే లోకేశ్‌ను ముఖ్యమంత్రి చేయడానికి జూనియర్ ఎన్టీఆర్‌పై అనేక కుట్రలకు తెరతీస్తున్నారని కొడాలి నాని ఆరోపించారు.

# సలహాలు ఇచ్చేవాళ్లు వైసీపీలో చేరుతున్నారు : పవన్

- తనకు ఇలాంటి వ్యక్తుల సలహాలు, సూచనలు అవసరం లేదు
- చిత్తూరు జిల్లా ఒక కుటుంబం చేతిలో బందీ అయింది
- వైసీపీకి కొమ్ము కాస్తున్న పోలీసులు జాగ్రత్తగా ఉండాలి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఈరోజు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... ప్రజారాజ్యం పార్టీలో ఉన్నప్పటి నుంచి తనకు శ్రీనివాస్ తెలుసని చెప్పారు. తనతో కలిసి ప్రయాణిస్తానని శ్రీనివాస్ చెప్పారని తెలిపారు. చిత్తూరు జిల్లా ఒక కుటుంబం చేతిలో బందీ అయిపోయిందని విమర్శించారు. పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిలతో తనకు వ్యక్తిగత వైరమేమీ లేదని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాయలసీమలో ఏమీ మిగలదని అన్నారు. రాయలసీమ నుంచి ఉపాధి కోసం ఎంతో మంది గల్ఫ్ దేశాలకు వెళ్లిపోతున్నారని చెప్పారు. జగన్ గ్యాంగ్ నుంచి రాయలసీమను రక్షించుకోవాలని అన్నారు. తనకు వ్యక్తిగతంగా డబ్బు, పలుకుబడి, పెద్ద కుటుంబం ఉన్నాయని... వాటిని వదులుకునే రాజకీయాల్లోకి వచ్చానని పవన్ చెప్పారు. తెలుగు జాతిని తన కుటుంబం అనుకున్నానని తెలిపారు. చిన్న కులాల్లో ఐక్యత లేకపోవడం వల్లే జగన్ కు ఊడిగం చేస్తున్నారని అన్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు తమ ఆవరణలోకి వచ్చారని.. ప్రజాస్వామ్యంలో ఇదంతా సాధారణమే అంటే కుదరదని చెప్పారు. వైసీపీకి కొమ్ము కాస్తున్న పోలీసు అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మరోవైపు కాపు నేతలు ముద్రగడ పద్మనాభం, చేగొండి హరిరామజోగయ్యలపై పవన్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. మొన్నటి వరకు వీరు తనకు సలహాలు ఇచ్చారని... ఇప్పుడు వైసీపీలోకి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. అవసరాల మేరకు మాట్లాడే వ్యక్తులు తనకు అవసరం లేదని అన్నారు. సీట్లు ఎన్ని తీసుకోవాలి, రాజకీయాలు ఎలా చేయాలి అనే విషయంపై ఇలాంటి వాళ్ల సలహాలు, సూచనలు తనకు అవసరం లేదని చెప్పారు. ఇకపై కాపు రిజర్వేషన్ల గురించి కానీ, ఇతర అంశాల గురించి కానీ పద్ధతి ప్రకారం మాట్లాడాలని సూచించారు.

# పోలీసులు కసిగా ఉన్నారు : కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

- గతంలో ఫోన్ చేస్తే వాట్సాప్ కాల్ చేయమని పోలీసు అధికారులు చెప్పేవారు
- ఇప్పుడు మామూలు ఫోన్లతోనే కాల్స్ చేస్తున్నారు
- నాలుగు రోజుల్లో మన ప్రభుత్వం వస్తుంది



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి ఘన విజయం సాధించబోతోందని టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలీసు అధికారుల్లో కూడా మార్పు వచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా పోలీసు అధికారుల ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తూ ఆయన ఒక కథ చెప్పారు. "శ్యామలమ్మ అని ఒక గయ్యాళి అత్త ఉండేది. ఆమెకు విమలమ్మ అనే ఒక కోడలు ఉండేది. ఆమె చాలా సాఫ్ట్. ఒక రోజు విమలమ్మ గందరగోళం చేస్తోంది. పనివాళ్లను పిలిచి ఆ వస్తువు ఇక్కడ పెట్టు, ఇది అక్కడ పెట్టు అని వాళ్లను దబాయిస్తోంది. అప్పుడు పక్కింటి రాములమ్మ అడిగిందంట. విమలమ్మా. విమలమ్మా. ఏంది బాగా రెచ్చిపోతున్నావు మీ అత్తలా ప్రవర్తిస్తున్నావని అడిగింది. దీంతో, ఇది ఎంత సేపులే.. మా అత్త మార్కెట్ కు పోయింది. ఆమె వచ్చేంత వరకే అని చెప్పింది. ఇంతలోనే అత్త శ్యామలమ్మ వచ్చేసింది. విమలమ్మ ఎప్పటి మాదిరిగానే చేతులు కట్టుకుని అత్తా, అత్తా అంటూ భయాన్ని వ్యక్తం చేసింది. ఇంతకు ముందు పోలీసు అధికారులకు మేము ఫోన్లు చేస్తుంటే... వాట్సప్ కాల్స్ చేయండి సార్ అనేవాళ్లు. లేదా వేరే ఫోన్ల నుంచి వాళ్లు కాల్స్ చేసేవాళ్లు. ఇప్పుడు మామూలు ఫోన్ నుంచే ఫోన్లు చేస్తున్నారు. ఏందయ్యా ఇది అని అడిగితే... ఇంకెన్ని రోజులు సార్, నాలుగు రోజుల్లో మన ప్రభుత్వం వచ్చేస్తుందని వాళ్లు చెపుతున్నారు. మాతో చాలా దుర్మార్గాలు చేయించారు సార్... ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత వాటినన్నింటికీ సరిదిద్దుకుంటాం సార్ అని పోలీసు అధికారులు మాతో చెప్పారు. మరో నాలుగైదు రోజులు మాత్రమే... ఆ తర్వాత వైసీపీ పని అయిపోయిట్టే. పోలీసులు కూడా బాగా కసిగా ఉన్నారు" అని కోటంరెడ్డి చెప్పారు.



# జగన్ దళిత నేతలను వేదికపై నుంచి దించేశారు

- జగన్ దళిత వ్యతిరేకి అంటూ వర్ల రామయ్య ఫైర్
- వెలిగొండ సభలో ఆదిమూలపు సురేశ్, తాడిపత్రి చంద్రశేఖర్ లను వేదిక నుంచి దింపేశారని ఆరోపణ
- జాతీయ ఎస్సీ కమిషన్ సుమోటోగా తీసుకోవాలని విజ్ఞప్తి

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వెలిగొండ సభలో దళిత నాయకులను జగన్ వేదికపై నుండి దించేయడం నేరమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య దుయ్యబట్టారు. జగన్ దళిత వ్యతిరేకి అని మండిపడ్డారు. తన పక్కన దళితులు కూర్చుంటే ఆయనకు గిట్టదు అని వెల్లడించారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలోని వెలిగొండ సభలో వైసీపీ ఇన్‌ఛార్జ్ తాడిపత్రి చంద్రశేఖర్, మంత్రి ఆదిమూలపు సురేశ్ లను వేదిక పైనుంచి కిందికి పంపేశారని వర్ల రామయ్య ఆరోపించారు. ఆ కుర్చీల్లో తన వర్గీయులైన వైవీ సుబ్బారెడ్డి, జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలను కూర్చోబెట్టారని వెల్లడించారు. "జగన్ పక్కన దళితులు కూర్చోవడం ఇష్టం లేకనే ఆదిమూలపు సురేశ్, తాడిపత్రి చంద్రశేఖర్ లను లేపి కిందికి పంపారు. గతంలో డిప్యూటీ సీఎం పినిపే విశ్వరూప్ ని సభలో మోకాళ్లపై కూర్చోబెట్టారు. మరో సభలో అందరూ కుర్చీలలో కూర్చుని ఉండగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి అందరికన్నా వెనుక చేతులు కట్టుకొని నిల్చోనేలా చేశారు. దళితులను వేదిక దిగిపోండని ముఖ్యమంత్రి అనటం చట్టరీత్యా నేరం. వెలిగొండ సభ వేదిక పై నుండి దళిత నాయకులను దించేయడంపై కేసు నమోదు చేయాలి. జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ ఈ ఘటనను సుమోటోగా తీసుకొని ఎస్సీ, ఎస్టీ యాక్టు కింద కేసు నమోదు చేయాలి" అని కోరారు. జగన్ కు రాష్ట్రంలోని దళితులంటే అస్సలు పడదు. దళితులు వద్దు గానీ దళితుల ఓట్లు మాత్రం జగన్ కు కావాలి. దళితుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి దళితులను అడుగడుగునా ఇబ్బందులపాలు చేస్తున్నాడు. ఇంతగా దళితులను ఈసడించుకుంటున్నా దళితుల్లో చైతన్యం కొరవడింది. దళితులంటే జగన్ కు ఎందుకింత వ్యతిరేకత, అసూయ, ఈసడింపు? ఇంతగా ఈసడించుకుంటున్నా, అవమానాలపాలు చేసినా వైసీపీ దళిత నాయకులు జీ హుజూర్ అంటున్నారు. ఈ సంఘటన పట్ల ఎస్సీ ఎస్టీ యాక్టు కింద కేసు నమోదు చేయాలి. ఈ సంఘటన పట్ల జగన్ దళితులకు సమాధానం చెప్పాలి.

# సచివాలయం మెట్లపై కేఏ పాల్..!

- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వినూత్న నిరసన
- సచివాలయం మెట్లపై బైఠాయించిన కేఏ పాల్
- తనను సమావేశానికి పిలవలేదని ఆవేదన



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్.. వినూత్న నిరసనకు దిగారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయం మెట్లపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం తీరుపై కేఏ పాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల మార్గదర్శకాలను వివరించేందుకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్య అధికారి ముకేశ్ కుమార్ మీనా కీలక సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి ప్రజాశాంతి పార్టీని ఆహ్వానించలేదని కేఏ పాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలోకి వెళ్లేందుకు కేఏ పాల్ ప్రయత్నించగా.. అక్కడ ఉన్న పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. దీంతో వారితో కేఏ పాల్ వాగ్వాదానికి దిగారు. అనంతరం అక్కడే కూర్చొని తన నిరసనను వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ప్రజాశాంతి పార్టీకి ఎందుకు ఆహ్వానం ఇవ్వలేదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మమతా రెడ్డితో కలిసి కేఏ పాల్ విజయవాడలోని సీఈఓ కార్యాలయానికి వెళ్లారు. దీంతో ఆ సమయంలో అక్కడే ఉన్న పోలీసులు అనుమతి లేదంటూ కేఏ పాల్‌ను అడ్డుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలోనే కేఏ పాల్ సీఈఓ కార్యాలయంలోకి వెళ్లి కూర్చోగా.. అక్కడి నుంచి బయటికి వెళ్లి కూర్చోవాలని పోలీసులు సూచించారు. దీంతో బయటకు వచ్చిన కేఏ పాల్.. మెట్లపై బైఠాయించారు. తాను ప్రపంచాన్ని శాసించి వచ్చానని.. ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నానని.. అయినా తనకు ఆహ్వానం ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుందని.. తాను విశాఖపట్నం నుంచి పోటీ చేస్తున్నానని ఏడాది క్రితమే ప్రకటించానని ఈ సందర్భంగా కేఏ పాల్ వెల్లడించారు. తాను శాంతియుతంగా అడుగుతుంటే లోపల కూర్చోమన్నారు.. మళ్లీ అక్కడి నుంచి బయట ఉండాలని సూచించారు. ఆ తర్వాత రిసెప్షన్‌లో కూర్చోమన్నారని.. ఫోన్‌లో మాట్లాడాలని ఒకరు అన్నారని తెలిపారు. వాట్ ఈస్ దిస్ అంటూ కేఏ పాల్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

# అటు పరీక్ష.. ఇటు తండ్రి మరణం..!

- విశాఖలో తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన కూతురు
- ఇంటర్ పరీక్ష రాసొచ్చిన తర్వాత అంత్యక్రియల నిర్వహణ
- ఈ ఘటన చూసి స్థానికులతో కన్నీళ్లు పెట్టించిన విషాదం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** విశాఖలో ఓ ఇంటర్ విద్యార్థిని ఇంట్లో విషాదం జరిగింది. కన్నతండ్రి మృతి చెందడంతో... ఆ బాధను గుండెల్లో నింపుకొని ఇంటర్ పరీక్ష రాసిన కుమార్తె, తిరిగొచ్చి తండ్రి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించింది. విశాఖ పారిశ్రామిక ప్రాంతం హనుమాన్‌నగర్‌కు చెందిన ఎల్ సోమేష్ కేన్సర్ సంబంధిత అనారోగ్యంతో 5వ తేదీ అర్ధరాత్రి సమయంలో ప్రాణాలు కోల్పోయారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు కాగా.. పెద్ద కుమార్తె మానసిక స్థితి సరిగా ఉండదు.. చిన్నకుమార్తె ఢిల్లీశ్వరి ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. బుధవారం ఉదయం సోమేష్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు గుల్లలపాలెం శ్మశానవాటికకు తరలించారు. తండ్రికి అంత్యక్రియలు నిర్వహించే బాధ్యత తనదే అని, పరీక్షకు వెళ్లనని చిన్నకుమార్తె పట్టుబట్టింది. స్థానికులు చిన్నకుమార్తెకు నచ్చజెప్పారు. పరీక్ష రాసి వచ్చే వరకు మృతదేహాన్ని అలాగే ఉంచుతామని చెప్పడంతో.. చిన్న కుమార్తె ఢిల్లీశ్వరి పరీక్ష కేంద్రానికి వెళ్లింది. తండ్రి మృతి చెందిన బాధతోనే పరీక్ష రాసొచ్చి అంత్యక్రియలు నిర్వహించింది. తండ్రి మృతి చెందాడన్న విషయం తెలుసుకోలేని పెద్దకుమార్తె.. అమ్మా ఇంటికి వెళ్లిపోదాం... నాన్న ఇంటికి వస్తాడులే అంటూ మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లితో అన్న మాటలు విని స్థానికులు చలించిపోయారు. తండ్రి చనిపోయాడన్న విషాదంలోనే పరీక్ష రాసి వచ్చిన ఢిల్లీశ్వరి కొడుకుగా మారి అంత్యక్రియలు నిర్వహించింది.

# మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా

- మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవికి పద్మ రాజీనామా
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖను పంపారు
- వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఉందంటూ ప్రచారం




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవికి వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖను పంపించారు. ఎన్నికల సమయంలో పార్టీ కోసం పని చేస్తానన్నారు. మహిళల సాధికారత కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని తీసుకుంటోందని.. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తాను ఈ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. జగన్ ప్రభుత్వంలో న్యాయం జరగలేదనే భావం కొందరిలో ఉండొచ్చని.. ఆయన కుటుంబ సభ్యుల్లోనే కొందరికి ఆ అభిప్రాయం ఉండొచ్చన్నారు. కానీ అది నిజం కాదని.. ఈ పార్టీ మహిళల సాధికారత కోసమే పని చేస్తూనే ఉంటుందన్నారు. అంతేకాదు ఎన్నికల్లో బరిలో పోటీ చేయడంపై వాసిరెడ్డి పద్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవే పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. ఎమ్మెల్యేగా బరిలోకి దిగమని చెప్తే సిద్ధమన్నారు. తన స్వస్థలం జగ్గయ్య పేట కాబట్టి అక్కడి నుంచే పోటీ చేస్తాననే అభిప్రాయం ఉండడం సహజం అన్నారు. కానీ పార్టీ అధిష్టానానిదే తుది నిర్ణయమని.. తాను పార్టీకోసం అన్నింటికీ సిద్ధం అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి తన రాజీనామాకు సంబంధం లేదంటూనే పద్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఆదిశిస్తే ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధమని.. తనది కమ్మ సామాజిక వర్గం, తన భర్తది ఎస్సీ సామాజిక వర్గమన్నారు. ఆ కాంబినేషన్‌లో అధిష్టానం ఆలోచన చేస్తుందన్నారు.. ఏమో గుర్రం ఎగరొచ్చు.. తనకు సీటు రావొచ్చన్నారు. పార్టీ కోసం పనిచేస్తా.. ఎన్నికల్లో పోటీకి సిద్ధమంటూనే.. వాసిరెడ్డి పద్మ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేశారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# మార్చి 8, ఎలా వచ్చిందో తెలుసా?

బ్రిటీష్ ఎంపి జాన్ స్టార్ట్ మిల్ 1869వ సంవత్సరంలో మహిళలకు ఓటు హక్కు కావాలని బ్రిటీష్ పార్లమెంటులో ప్రస్తావించి డిమాండ్ చేశారు. 1893 సెప్టెంబరు 19న న్యూజిలాండ్ ప్రభుత్వం మహిళలకు ఓటు హక్కు కల్పిస్తూ తీర్మానం చేసిన ఏకైక దేశం. ఇతర దేశాలలో మహిళలకు ఓటు హక్కు చాలా సంవత్సరాల వరకు లభించలేదు.

కోపెన్‌హెగన్‌లో 1910వ సంవత్సరంలో రెండవ అంతర్జాతీయ మహిళా ఉద్యోగినుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనే మహిళలకు ప్రత్యేకంగా ఓ రోజుండాలని అదే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రతి దేశంలోని మహిళలు జరుపుకోవాలని జర్మనీకి చెందిన సోషియల్ డెమోక్రటిక్ పార్టీలోని వుమెన్స్ కార్యాలయంలో అధికారి అయిన క్లారా జెట్‌కిన్ కోరారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులు తమ కోర్కెలను విన్నవించుకునే వెసలుబాటు కలగాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో 17 దేశాల నుంచి వివిధ సంఘాలకు చెందిన మహిళా నాయకురాళ్ళు దాదాపు వందమంది హాజరైనారు. ఇందులో ఆమె చెప్పిన డిమాండుకు ప్రతి ఒక్కరు ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతూ ధన్యవాదాలు చెప్పారు. ఇక అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి ఎనిమిదవ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటుంటారు. దేశం, జాతి, భాష, రాజ్యం, సంస్కృతి, భేదభావాలకు తావు లేకుండా మహిళలందరూ ఒకచోట చేరి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. చరిత్రను అనుసరించి సాధికారత సాధన దిశగా మహిళలు పోరాటానికి అంకురార్పణ చేశారు.

ప్రాచీన గ్రీకు రాజ్యంలో లీసిస్ట్రాటా పేరు గల మహిళ ఫ్రెంచి విప్లవం ద్వారా యుద్ధానికి ముగింపు చెప్పాలని విజ్ఞప్తి చేస్తూ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. పార్సీ మహిళలతో కూడిన సమూహం ఒకటి ఇదే రోజున వెర్సెల్స్‌లో ఒక ఊరేగింపును నిర్వహించింది. యుద్ధం కారణంగా మహిళలపై రోజురోజుకు పెరిగిపోతున్న అత్యాచారాలను నిరోధించాలని డిమాండ్ చేస్తూ వారు ఈ ఊరేగింపు జరిపారు.

1909వ సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో అమెరికాలో మహిళా దినోత్సవం జరిగింది. 1910 సంవత్సరంలో కొపెన్‌హెగన్‌లో సోషలిస్ట్ ఇంటర్నేషనల్ ద్వారా మహిళా దినోత్సవం ఆవిర్భవించింది. 1911 సంవత్సరంలో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ మరియు స్విట్జర్లాండ్ దేశాల్లో లక్షలాదిగా మహిళలు తరలివచ్చి ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

మతాధికారం, ప్రభుత్వ ఉద్యోగాల్లో తగు ప్రాధాన్యత, కార్యాలయాల్లో మహిళలపట్ల వివక్షత నిర్మూలన తదితర డిమాండ్ల సాధన కోసం మహిళలు ఈ ర్యాలీ నిర్వహించారు. 1913 -14 మధ్య కాలంలో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో శాంతిని స్థాపించాలని కోరుతూ ఫిబ్రవరి మాసంలో వచ్చిన చివరి ఆదివారం నాడు రష్యా దేశానికి చెందిన పలువురు మహిళలు మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు.

ఐరోపా అంతటా యుద్ధ వ్యతిరేక ఆందోళన కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. 1917వ సంవత్సరం వరకు జరిగిన ప్రపంచ యుద్ధంలో రష్యాకు చెందిన సైనికులు దాదాపు రెండు లక్షలకు పైగా మరణించారు. ఆహారం మరియు శాంతిని కోరుతూ ఇదే రోజున రష్యా మహిళలు ధర్నా కార్యక్రమం చేపట్టారు. తమ ఉద్యమాలు, పోరాటాలతో రష్యా మహిళలు ఓటు హక్కును సాధించుకున్నారు. మహిళలు సాధించిన విజయాలకు చిహ్నంగా సాధికారతను పొందే క్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం మార్చి ఎనిమిదవ తేదీన విశ్వవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.




**తొలిసారిగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 19 (మార్చి 8న కాదు) జెట్కిన్ ఘనంగా ప్రారంభించారు. పర్షియన్ రాజు మహిళలకు ఓటు హక్కు కల్పిస్తామని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకునేందుకు మార్చి 19, 1848న అంగీకరించాడు. తదుపరి అతను ఇచ్చిన వాగ్దానాలన్నిటినీ నెరవేర్చాడు. కాని మహిళలకు ఓటు హక్కును కల్పించడం మాత్రం చట్టబద్ధత కల్పించలేదు. ఇచ్చిన మాట నెరవేర్చలేకపోయాడు.**

## బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఫిక్స్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ బై ఎలక్షన్‌కు బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించింది. పార్టీ తరఫున పోటీకి నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డిని అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, నవీన్ కుమార్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేశారు. నందిగామ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ రెడ్డి, గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జడ్పీ వైస్‌చైర్మన్‌గా పని చేశారు. కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో ఆయన బీఆర్ఎస్ తరఫున ఎన్నికల బరిలో దిగనున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 4న నోటిఫికేషన్ విడుదల చేయగా, ఆ రోజు నుంచి మార్చి 11 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 12న నామినేషన్ల పరిశీలన, 14న నామినేషన్ల ఉప సంహరణ గడువుగా ఎన్నికల సంఘం వెల్లడించింది. మార్చి 28న పోలింగ్ జరగనుంది. ఎన్నిక నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు స్పష్టం చేశారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు 2021 నవంబరులో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ 2 స్థానాలకు నోటిఫికేషన్ పడింది. అప్పుడు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో బీఆర్ఎస్‌అధికారంలో ఉండటం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కూడా అదే పార్టీకి చెందిన వారు కావడంతో ఇతర పార్టీల అభ్యర్థులు పోటీకి ఆసక్తి చూపలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఈ ఉప ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాన పార్టీలు ఈ ఎన్నికపై ప్రత్యేక దృష్టి సారించాయి. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నియోజకవర్గం పూర్వ మహబూబ్‌నగర్‌లోని 14 నియోజకవర్గాల్లో ఎన్నికైన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పురపాలిక కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటర్లుగా ఉంటారు. 2021లో 1,445 మంది ఓటర్లు ఉన్నారు. స్థానిక సంస్థల పదవీ కాలం ముగియకపోవడం వల్ల ప్రస్తుతం వారే ఓటర్లుగా ఉండనున్నారు. అప్పట్లో 1039 మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి 241 మంది, బీజేపీ నుంచి 119 మంది, ఇతరులు 46 మంది ప్రజాప్రతినిధులుగా ఉన్నారు.





## కేటీఆర్.. నీ సవాల్ కు నేను సిద్ధం

- **కేటీఆర్ పై విరుచుకుపడ్డ బండి సంజయ్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై మాజీ మంత్రి కేటీఆర్ విసిరిన సవాల్ ను స్వీకరిస్తున్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ప్రజాహిత యాత్రలో భాగంగా గురువారం సాయంత్రం చొప్పదండి పట్టణంలో బండి పర్యటించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కరీంనగర్ అభివృద్ధితో పాటు తాను చేసిన పోరాటాలు, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై కరీంనగర్ కమాన్ వేదికగా చర్చించేందుకు సిద్ధమని చెప్పారు. తనతో చర్చించేందుకు కేసీఆర్ ను తీసుకురావాలని సూచించారు. కేటీఆర్ కు ప్రతి సవాల్ విసిరారు. 'కరీంనగర్ కు నేను చేసిన అభివృద్ధితో పాటు రాముడి అంశంపై ఎన్నికల్లోకి వెళుతున్నా.. నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాం.. ఓడిపోతే హిందుత్వం, బీజేపీ గురించి మాట్లాడను. మరి నేను గెలిస్తే.. బీఆర్ఎస్ పార్టీని మూసేసి ఫాంహౌజ్ కే పరిమితమైతారా?'' అంటూ సవాల్ సంధించారు. "రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే.. మోదీ అంటారు? మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు ఎందుకు అక్క?".. అని ప్రశ్నించారు. అన్ని పనుల కోసం మోదీ నిధులు ఇచ్చారాని అంటారాని , ఓటు మాత్రం కాంగ్రెస్ కు వేశారాని, ఈ సారి అలా చేయకండని వేడుకున్నారు. రేషన్ కార్డుల పేరు చెప్పి ఆరు గ్యారంటీలను ఎగ్గొట్టే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నాదని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో నరేంద్ర మోడీ కి ఓటు వేయకుంటే రైతుల సబ్సిడీ, రేషన్ ఆగిపోతుందని బండి సంచలన వ్యాఖ్యలు చేశారు. "దయచేసి ఆలోచించండి అక్క.. మీ కోసం కొట్లాడిన మాకు ఓటేసి, మోదీని ప్రధాని చేయండి" అంటూ వేడుకున్నారు.

## నియోజకవర్గానికో మహిళా వృద్ధాశ్రమం

- **వృద్దులకు అండగా తెలంగాణ ప్రభుత్వం**
- **పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క**
- **శామీర్‌పేటలో ఓల్డేజ్ హోం ప్రారంభం**
- **కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చొరవ భేష్**

**విశాల భారతి, జనగామ:**





ఆదరణకు నోచుకోని తల్లులకు భరోసాగా నిలుస్తూ.. అమ్మ ప్రేమను గుర్తుకు చేసుకుంటూ.. అనాథ తల్లులకు పెద్ద కొడుకుగా మారారు.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. అవుతున్నారు. తన తల్లి జ్ఞాపకాలను.. వృద్ధాశ్రమం రూపంలో చూసుకుంటూ వారికి సేవలందించాలని తలిచారు.. ఈ నేపథ్యంలో తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా వృద్ధాశ్రమ భవనం నిర్మించి అభాగ్యులైన వృద్ధ తల్లులకు నీడనిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని శామీర్‌పేట వద్ద 'కోమటిరెడ్డి సుశీలమ్మ' ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3.20 ఎకరాల్లో రూ. 15 కోట్లతో మహిళా వృద్ధాశ్రమం (రుద్రమ దేవి ఓల్డ్ ఏజ్ హోం సొసైటీని) నిర్మించారు. ఈ ఓల్డేజ్‌హోమ్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి , మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి , కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అడిషనల్‌కలెక్టర్‌పింకేశ్ కుమార్ తో కలిసి గురువారం ప్రారంభించారు.

**పెద్ద వాళ్లు పసి పిల్లలతో సమానం**
**– పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెద్దవాళ్లు పసి పిల్లలతో సమానమని, వారి ఆలన పాలన చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతో ఉందన్నారు. వాళ్లు లేకుంటే మనం లేమని సీతక్క అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుంటే ఇలాంటి ఆశ్రమాల అవసరం మనకు రాదన్నారు. ప్రభుత్వం వృద్దులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అదే విధంగా మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. రుద్రమ దేవి సొసైటీ మనందరికీ ఆదర్శమని సీతక్క అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఆరు గ్యారంటీలతో రూపకల్పన చేసిందన్నారు. తొలి విడతగా ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణానికి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 గ్యాస్ సిలిండర్ లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, రాణీ రుద్రమ్మ మహిళా సొసైటీ సీఈవో కవిత రెడ్డి, జనగాం డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, యాదాద్రి భువనగిరి డీసీసీ ప్రెసిడెంట్ అండెం సంజీవ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**126 మంది వృద్ధులకు సేవలు**

మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థలంలో ఎకరన్నరలో అనాథ ఆశ్రమం.. మరో ఎకరన్నరలో గ్రీనరీ, కూరగాయల తోటలు తదితరాలకు వినియోగిస్తున్నారు. ఇందులో 126మంది వృద్ధుల కోసం సౌకర్యాలు కల్పించారు. 8బ్లాక్‌లుగా విభజించి, 7గురు వృద్ధులకు మరొకటి సిబ్బంది కోసం కేటాయించారు. ఒక్కో బ్లాక్‌లో 18మంది వృద్ధులు ఉండేలా ప్లాన్ చేశారు.



ప్రతి బ్లాక్‌లో కేర్‌టేకర్ పర్యవేక్షణ 24గంటల పాటు ఉంటుంది. వృద్ధులకు అత్యవసర సమయంలో వైద్య పరీక్షలు అందించేలా డాక్టర్ సెల్ ఏర్పాటు చేశారు. ఎమర్జెన్సీ వార్డులో నాలుగు ఐసీయూ బెడ్లు, ఆక్సిజన్ సిలిండర్‌తోపాటు ఇద్దరు డాక్టర్లు, నలుగురు నర్సులు సేవలందిస్తారు. నిరంతర పర్యవేక్షణకు 80 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వృద్ధుల కాలక్షేపం కోసం ప్రత్యేక హాల్ నిర్మించి, అందులో భారీ ఎల్ఈడీ టీవీని అమర్చారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఏసీ కిట్లను అమర్చారు. అంబులెన్స్ వెహికల్ కూడా ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వృద్ధాశ్రమంలో సగం మేర సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ వినియోగించేలా చర్యలు చేపట్టారు. ఆశ్రమం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సేంద్రియ పద్ధతులలో వరి, కూరగాయలు సాగు చేసేందుకు ఆలోచన చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

- **అసెంబ్లీ కమిటీ హాల్లో ఆవిష్కరించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్**
- **డైరీలో తెలంగాణ సమాచారం ఉందంటూ కితాబు**
- **తెలంగాణ ఉద్యమానికి దశా, దిశానిర్దేశం చేసిందన్న పద్మాచారి**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ ఉద్యోగుల సంఘం -2024 డైరీని తెలంగాణ శాసన సభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్‌కుమార్ గారు ఆవిష్కరించారు. గురువారం తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్లో ఉద్యోగుల సంఘం చైర్మన్ శ్రీ పద్మాచారి గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టీజేఎస్ చీఫ్, ప్రొఫెసర్ శ్రీ కోదండరాం గారు, ఏపీపీఎస్సీ మాజీ మెంబర్ శ్రీ డి. సుధాకర్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి దశా, దిశా నిర్దేశం చేసిన సంఘం తెలంగాణ ఉద్యోగుల సంఘం అని కొనియాడారు. సంఘానికి సంబంధించిన, రాష్ట్రానికి సంబంధించిన సమగ్ర సమాచారం ఇందులో ఉందన్నారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్, అధ్యక్షుడు, కమిటీ సభ్యులను స్పీకర్ అభినందించారు. అనంతరం తెలంగాణ ఉద్యోగుల సంఘం చైర్మన్ శ్రీ పద్మాచారి గారు మాట్లాడుతూ.. డైరీ ఆవిష్కరణకు వచ్చిన స్పీకర్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ, రాజకీయ, ఉద్యోగ, నిరుద్యోగుల డైరీ అన్నారు. ఈ డైరీ గురించి నిరుద్యోగులు, ఉద్యమకారులు ప్రతీ జనవరిలో... ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ ఉద్యమానికి ఏకోన్ముకులను చేసిన ఘనత తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సీహెచ్‌హరీశ్‌కుమార్‌రెడ్డి, వి. సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, డైరీ కమిటీ చైర్మన్ ఎస్. శ్రీనివాస్, ఫైనాన్స్‌సెక్రటరీ జక్కోజు వెంకటేశ్, వి. కృష్ణ, ఎస్‌నర్సింగ్ రావు, సిటీ ప్రెసిడెంట్‌డా. శంకర్ భూక్యా, డాక్టర్‌షరీప్, తదితరులు పాల్గొన్నారు.



# పాతకోట మైసమ్మకు మొక్కు

**చిన్నారెడ్డి**

**వనపర్తి, విశాల భారతి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, పాతకోట మైసమ్మకు మొక్కు తీర్చుకుంటారని మొక్కుకొని ఉంటినియని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గురువారం పాతకోటలో వెలిసిన పూర్వీకులు ప్రతిష్టించిన మైసమ్మ తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారి వనపర్తి జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా కేంద్రంలోని గాంధీ చౌక్ పాతకోటలోని కోట మైసమ్మ దేవాలయంలో పీసీసీ డెలిగేట్, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్ తో కలిసి అమ్మవారికి మొక్కు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా



డుతూ... రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని, వనపర్తి అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని మనసారా వేడుకోవడం జరిగిందనీ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువత పలువురు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



**వనపర్తి, విశాల భారతి:**ఏప్రిల్ 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న యువత నామినేషన్ వేసే చివరి రోజు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. కొత్త ఓటర్ల నమోదు, తుది ఓటరు జాబిత అనంతరం వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, ఫారం 6,7,8 ల పరిష్కారం, 1500 అంతకన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్ ల నుండి మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు వంటి అంశాలపై సలహాలు సూచనలు తీసుకోడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు నామినేషన్ వేసే చివరి రోజు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం తమ వంతుగా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు ఎపిక్ కార్డులు పోస్ట్ ద్వారా పంపించడం జరుగుతుందనీ తెలిపారు. వచ్చిన ఫారం 6,7,8 లను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వీపబగండ్ల, అయ్యవారిపల్లి, మియాపూర్, పాన్ గల్ మండలం నిజామాబాద్, వనపర్తి, చిట్యాల, నాగరాల, గోపాల్ పేట, తాడిపర్తి, పెబ్బేర్ మండలం రామమ్మపేట లలో అగ్జిలరి పోలింగ్ స్టేషన్ ల ఆవశ్యకతను గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ వెన్నా చారీ, టిడిపి కే. శంకర్, సి.పి.యం మొహమ్మద్ జబ్బార్, బి.ఆర్.ఎస్ సయ్యద్ జమిల్, సి.పి ఐ రమేష్,బిజెపి నుండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం కానున్న నేషనల్ కోపరేటివ్ డేటాబేస్ పోర్టల్

**కరీంనగర్, విశాల భారతి:**భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తున్న సహకార రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి వీలుగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న విధానాలలో భాగంగా ఈ నెల 8న శుక్రవారం కేంద్ర సహకార మంత్రి చేతుల మీదుగా నేషనల్ కోపరేటివ్ డేటా బేస్ పోర్టల్ ను ప్రారంభించనున్నారని డాక్టర్ శ్రీనివాస్ వెల్లడించినారు. కరీంనగర్ లో విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ పోర్టల్ ద్వారా సహకార వ్యవస్థలోని వివిధ రంగాల పనితీరును సమీక్షించడం ద్వారా నిర్దేశించుకున్న ఫలితాలను రాబట్టడానికి తధానగుణంగా నిర్ణయాలను తీసుకొనుట సులభతరం అవుతుం




దని అన్నారు. నేషనల్ కోపరేటివ్ డేటా బేస్ పాటలు ద్వారా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహకార సంస్థల్లో జరిగే వ్యాపార లావాదేవీలు అనుసరిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ అదేవిధంగా అందుబాటులో ఉన్న గణాంకాలు అధ్యయనం చేయడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అన్నారు.



# సైన్స్ తోనే మెరుగైన సమాజం

- విద్యార్థులు సైన్స్ పై దృష్టి పెట్టాలి
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- శ్రీ వైష్ణవి స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**పటాన్ చెరు,విశాలభారతి:**సైన్స్ తోనే మెరుగైన సమాజం ఏర్పడుతుందని, విద్యార్థులు సైన్స్ పై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లోని శ్రీ వైష్ణవి హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంధర్భంగా నీలం మధు మాట్లాడుతూ సైన్స్ ప్రమేయం లేకుండా ఈ విశాల విశ్వంలో ఏదీ లేదన్నారు. ఏ విషయం తీసుకున్నా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అది సైన్స్ తో సంబంధం ఉంటుందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్ పై ఆసక్తి పెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణకు రూపం దాల్చే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గడ్డం శ్రీశైలం, బురిగారి అంజీ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పెంటయ్య, రవి, రాఘవేంద్ర, మణికంఠ,రాజు, తన్వీర్, రహీమ్, అంతయ్య, నవీన్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

**బిజెపి సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి**

**శంకర్‌పల్లి, విశాలభారతి:** చేవెళ్ల గడ్డపై బిజెపి బలపరిచిన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని శంకర్‌పల్లి మండల మహాలింగాపురం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు గండు రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం రవీందర్ రెడ్డి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అవసరం ప్రజలకు ఎంతో ఉందని, తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో మంది పేదలకు చెక్కుల పంపిణీ, ఎగ్జామ్ ప్యాడ్స్ వంటి సేవలు ఎన్నో చేస్తున్నారని అన్నారు. కేంద్రంలోఅధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, చేవెళ్ల ఎంపీ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం, కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని, రవీందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

**నిస్వార్ధ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పి.అరవింద్**

**వనపర్తి, విశాల భారతి :**విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయని ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పి. అరవింద్ అన్నారు. గురువారం నెహ్రూ యువ కేంద్రం, నిస్వార్థ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కొత్తకోట మోడల్ స్కూల్ విద్యార్థులకు వాలిబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థి దశలో క్రీడల వల్ల శారీరక, మానసిక ఒత్తిడిని జయించే శక్తి వస్తుంది పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. గెలుపోవటంలో సమానంగా సమానంగా స్వీకరించాలని, చదువులో మాత్రం పోటీపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ చారి, టీజీవీపీ జిల్లా అధ్యక్షులు రవి యాదవ్, ఉపాధ్యాయులు నరేష్, పిఈటీ లు రాధిక,ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ.

**ఎస్ఆర్ ఫౌండేషన్ చేయూత..**

**మేడిపల్లి,విశాలభారతి:**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్ఆర్ (సాయి రామ్) ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శంషాబాద్ సాయిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షలకు అవసరమైన పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు అందించారు. ఈ సందర్భంగా సాయిరాం రెడ్డి మాట్లాడుతూ ఇష్టంతో చదివి ఉన్నత స్థానంలో నిలవాలని అప్పుడే సమాజంలో తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు.చదువుతోనే ఏదైనా సాదించగలరని అన్నారు. ఎస్ ఆర్ ఫౌండేషన్ పేద విద్యార్థులకు,పేద ప్రజలకు ఎల్లప్పుడూ సహాయం చేయడానికి ముందు వరుసలో ఉంటుందని తెలిపారు.



# అసెంబ్లీ ఎన్నికలకు మించి పని చేయాలి

**స్పీకర్ ప్రసాద్ కుమార్**

**శంకర్ పల్లి, విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికలకు మించి పనిచేయాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండల మున్సిపల్ కు చెందిన నాయకులు స్పీకర్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్ మాట్లాడుతూ దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించే పరిస్థితులు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ భీమ్ భరత్, మాజీ ఎంపిటిసి ఎజాస్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



# బెల్లంపల్లి బుగ్గ ఆలయాన్ని సందర్శించిన డిసిపి

**బెల్లంపల్లి, విశాల భారతి:**బెల్లంపల్లి లోని బుగ్గ ఆలయాన్నిమధ్యాహ్నం డీసీపీ మంచిర్యాల ఏసీపీ బెల్లంపల్లితో కలిసి బందోబస్తును పరిశీలించి, గుడిలో పూజలు చేసి బందోబస్తును సజావుగా పూర్తి చేసేందుకు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తును జాగ్రత్తగా చూసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ , రూరల్ సిఐ, వన్ టౌన్, సిఐ, టూ



టౌన్ ఎస్ఐ. వన్ టౌన్ ఎస్ఐ తాళ్ల గుజ్జల ఎస్సై తదితరులు పాల్గొన్నారు



# ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి

**వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి**

**శంకర్‌పల్లి, విశాలభారతి:** గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండల అంతప్పగూడ గ్రామ రంగనాయక స్వామి ఆలయంలో జడ్పీ చైర్మన్ సునీత రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ ఎంత చదివినా, దేశ విదేశాలకు వెళ్లినా మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను కొనసాగించడానికి కృషి చేయాలన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎజాస్, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సులబ్ కాంప్లెక్స్ లు లేక మహిళలకు తీవ్ర ఇబ్బందులు

- మహిళా ఆత్మగౌరానికి తీవ్ర అవమానం..
- గాంధీచౌక్ లో సులాబ్ కాంప్లెక్స్ కరువు

**వనపర్తి, విశాల భారతి :**మహిళలకు ఆత్మగౌరవంగా చెప్పబడ్డ మౌలిక వసతుల్లో ఒకటిగా ఉన్న" ఆ ఒక్కటి కి" తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుకునే పరిస్థితి నెలకొంది. జిల్లా కేంద్రంలో ప్రధాన కూడలిగా ఉన్న గాంధీ చౌక్ లో సులబ్ కాంప్లెక్స్ లేకపోవడం ముఖ్య కారణమని చెప్పాలి. జిల్లా కేంద్రానికి ప్రతి రోజు వందల నుంచి వేల సంఖ్యలో వచ్చే మహిళలు టాయిలెట్ కి వెళ్లాలంటే కాళీస్థలం లేక కాంప్లెక్స్ లేక వాళ్లు పడుతున్న బాధ వర్ణనానితం. గతంలో రోడ్ల విస్తరణ సుందరీకరణ పనులకు ముందు గాంధీ చౌక్ సమీపంలో సులబ్ కాంప్లెక్స్ ఉండేది. కానీ జిల్లా ఏర్పడిన అనంతరం జిల్లాలో ప్రభుత్వ ఇతర, ప్రభుత్వ కార్యాలయంలో పనుల నిమిత్తం వచ్చే జనాలకు మాత్రం ఈ సమస్య మరి జటిలంగా మారింది. సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కౌన్సిల్ సభ్యులు పట్టని సమస్యగా, ప్రజాసమస్యలు తమకెందుకు తమ వార్డుల సమస్య తమకే తెలుసు జిల్లా కేంద్రంలో సమస్యలు మాకెందుకు అన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరును పుర ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల కొన్ని ప్రధాన కూడలి వద్ద మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ప్రస్తుతం అవి మటుమాయణం కావడం, మున్సిపల్ అధికారులు, అవసరమైనప్పుడు పెట్టడం, పెట్టకపోవడం చూస్తుంటే తాత్కాలికంగా మొబైల్ టాలెంట్ పెట్టడం వెనక కాణాలు ఏంటో అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. మహిళలకు ఎంతో ముఖ్యమైన ఆ వసతికి సంబంధించిన సమస్యపై మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఒక్కసారైనా వాళ్లు పడుతున్న బాధకు గురించి సమస్యలేవనిత్తారా, చర్చించారా , అంటే సమాధానం చర్చించలేదని అర్థమవుతుంది. మొబైల్ టాయిలెట్ను పెట్టడం వాళ్ళిష్టమే... తీసేయడం వల్ల ఇష్టమే... రోడ్ల విస్తరణ పనుల్లో భాగంగా ప్రజలకు అసౌకర్యం కలవద్దని ఆలోచించి ఏర్పాటు చేయడం అది అతి కొద్ది రోజుల్లో వినియోగం ఉన్న వాటిని మటుమాయం చేయడం వెనక ఉన్న ఆంతర్యం ఏంటో అధికారులకు, కౌన్సిల్ సభ్యులకు మాత్రమే తెలియాలంటూ ఒకరిపై మరొకరు దాటివేసే ధోరణికి అద్దం పడుతుంది. స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి అయినా ఈ సమస్యపై దృష్టి పెట్టి సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తే మహిళల ఆత్మ గౌరవానికి ఒక వసతి కల్పించిన వాళ్ళవుతారని పలు ధీమా వ్యక్తం చేశారు.

# బాధితులకు ఎల్ఓసి అందజేత

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం శెట్పల్లి గ్రామానికి చెందిన చిన్న గంగారం అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వారిది పేద కుటుంబం కావడం, వైద్యం కోసం ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చవుతుండడంతో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు. వేంటనే ఆయన ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 1,50,000 రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి వారికి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.





# షాదీఖానా స్థలం కాపాడాలని కలెక్టర్ కు వినతిపత్రం

**మైనారిటీ నాయకులు**

**మంచిర్యాల, విశాల భారతి:**బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వార్షిక బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భదావత్ సంతోష్ కి షాదీఖానా స్థలం కబ్జా చేసి అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకొని భూకబ్జాదారుల నుండి షాదీఖానా స్థలం కాపాడి బెల్లంపల్లి మైనారిటీలకు అప్పగించాలని మైనారిటీ నాయకులు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతు త్వరలో అక్రమకట్టడాలు తొలగించి మైనారిటీ లకు న్యాయం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది.



## నవభారత్ సీడ్స్ కంపెనీ క్షేత్ర స్థాయి ప్రదర్శన

**కల్వకుర్తి, విశాల భారతి:**కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం తిమ్మనపల్లిలో గురువారం నవభారత్ సీడ్స్ కంపెనీ వారు క్షేత్రస్థాయి పర్యటన చేశారు. గ్రామానికి చెందిన అనంత రాములు అనే రైతు 3 ఎకరాల పోలంలో నవభారత్ సీడ్స్ కంపెనీ వారి ఆముదలు కోయినూరు 66 అనే విత్తన రకం సాగు చేసినట్లు వారు తెలిపారు. ఆముదంలో వచ్చే దిగుబడుల గూర్చి సేల్స్ ఆఫీసర్ ముత్యాల రమేష్ రేవల్లి, తిమ్మనపల్లి, బోయినిపల్లి, గ్రామాల చుట్టుపక్కల రైతులకు తగు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ నవభారత్ సీడ్స్ కంపెనీ కోయినూరు 66 ఆముదం విత్తనాలతో రైతులు అధిక దిగుబడులు పొందడమే కాకుండా కీటక నాషణాల నుండి తట్టుకొని చాలా మంచి దిగుబడులను ఇస్తుంది అని తెలిపారు. రైతులు నవభారత్ సీడ్స్ కంపెనీ కోయినూరు 66 విత్తనాలతో అధిక లాభదాయకం పొందవచ్చని రైతులకు సూచించారు. ప్రతి ఒక్క రైతు నవభారత్ సీడ్స్ కంపెనీ విత్తనాలు వాడాలని అన్నారు. ఇట్టి ప్రదర్శనకు, డీలర్లు, వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వాసవి కన్యకా పరమేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**కల్వకుర్తి, విశాల భారతి:**నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పెద్ద కొత్తపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవం గురువారం పెద్ద కొత్తపల్లిలో నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో నాగర్కర్నూల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలన్నారు. పెద్ద కొత్తపల్లిలో అమ్మవారి ఆలయ నిర్మాణం ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు చంద్రమౌళి ఆధ్వర్యంలో రమేష్ బాబుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్ళపల్లి శ్రీధర్లనుశాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సాతాపూర్ మల్లేష్, రాజు, రాజశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## దైవం మానవ రూపం

**జిల్లెల చిన్నారెడ్డి..**

**వనపర్తి, విశాల భారతి:** ప్రతి మనిషి సేవాగుణంతో సాటి మనిషికి సాయం చేస్తే మనిషిలో దైవ గుణాలు కలిగిన వాళ్ళమవుతామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. శ్వేతా నగర్ కాలనీలో 88వ త్రిమూర్తి శివ జయంతి వేడుకల్లో పాల్గొని, బ్రహ్మకుమారి సేవాసమితి ఆధ్వర్యంలో శివుడి జ్యోతిర్లింగాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కైలాస శిఖరంలో కొలువుదీరిన పరమశివుని దర్శించాలని ఆయన అన్నారు. శాంతి మార్గంలో ఉన్నప్పుడు దైవ అనుగ్రహం పొందగలిగే శక్తి సామర్థ్యాలను పొందగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమార్, బి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గృహజ్యోతి జీరో బిల్లుల పంపిణీ

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం విద్యుత్ శాఖ, కాంగ్రెస్ నాయకులు గృహజ్యోతి జీరో బిల్లులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శిఖ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తుందని, గృహజ్యోతితో ప్రజలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను కూడా ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ పొన్నాల హేమలత మనసుదన్ రెడ్డి, గజ్జి వీరయ్య, మహేందర్, యాదిరెడ్డి, దేవరాజ్, శిఖ క్రాంతి, నాగిరెడ్డి, ఓదేలు, రాజయ్య, ఐలయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పాత్ర ఎంతో కీలకమైనది

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల, విశాల భారతి:**కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు అన్ని రంగాలలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా సంక్షేమశాఖ అధికారి కె.చిన్నయ్య, డి.సి.సి.పి. అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, దేశం ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఆర్మీ, నేవి, ఎయిర్ఫోర్స్, శాస్త్రవేత్తలుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి రంగంలో వారి ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళలు సాధిస్తున్న విజయాలకు గుర్తించినిచ్చి మరింత ప్రోత్సాహించాలని అన్నారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని, అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.డి.సి.సి.పి. అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళా దినోత్సవం కేవలం ఒక్కరోజు జరుపుకునే వేడుక కాదని, మహిళలు ప్రతి రోజు ప్రతి పనిలో నిమగ్నమై దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారని, మహిళని ఒక ఆదిశక్తిగా పూజించే దేశం మనదని అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా అధికారులు, ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన మోటార్ సైకిళ్ళను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి:** ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి నా కలం అక్షర సత్యం ఫౌండేషన్ గురువారం చేయూతనందించి మానవతా దృక్పథం చాటుకున్నారు. భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామానికి చెందిన చేని శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనది నిరుపేద కుటుంబం కావడంతో కనీసం తినడానికి కూడా బియ్యం, నిత్యావసర సరుకులు లేని పరిస్థితి, అది చూసి నా కలం అక్షర సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెండోరా ఎంపీటీసీ ఆరే లావణ్యరవీందర్ చేతుల మిదిగా నిత్యావసర వస్తువులను అందజేశారు. దీనికి సహకరించిన కుంటా రాజేశ్వర్, ఎంపీటీసీ ఆరే లావణ్యరవీందర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆరే రవీందర్ మాట్లాడుతూ చేని శ్రీనివాస్ లత కుటుంబ పరిస్థితిని చూసి తమవంతు సహాయం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్గోట్ బాబూరావు, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, బోడిగే లింబద్రి గౌడ్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పల్లికొండ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు దొన్ కంటి రాజేష్ విద్యుత్ అధికారులతో కలిసి గృహ జ్యోతి లబ్దిదారులకు జీరో బిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్,ప్రవీణ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మగవాడి విజయానికి మూలం ఒక మహిళ

**ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖేడ్ ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి పాల్గొని మహిళా శక్తినీ గుర్తు చేశారు. సృష్టికి మూలం అమ్మ వారికీ శతకోటి వందనాలు. ఒక మగవాడి విజయానికి మూలం ఒక మహిళా అని గుర్తు చేశారు. మహిలలు అందరూ ఉపాధి, ఉద్యోగ, రాజకీయ, స్వయంకృషి రంగలో రాణించాలని అభివృద్ధికి బాటలు వేయాలని వారు కోరారు. నియోజకవర్గం మొత్తం మహిళా నాయకులు ఎమ్మెల్యే సతీమణి అనుపమ సంజీవరెడ్డి ,ఎంపీపీలు చాంది భాయ్, మోతిబాయ్, సర్పంచ్లు పల్లవి స్వప్న, నాయకులురాలు జ్యోతి, వాణి, అపర్ణ, జయశ్రీ, ప్రతిభ, మహిళా టీచర్ లు ఆశ వర్కర్ లు అంగన్వాడీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## మహిళ అబల కాదు సబల

**గరిడేపల్లి, విశాలభారతి:** మహిళ అబల కాదు సబల అని ఎంపీడీఓ వనజ అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయం లో గురువారం మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల అభివృద్ధి అధికారి కే వనజ సమక్షంలో మండల పరిషత్ మహిళా సిబ్బందికి, ఉపాధి హామీ మహిళా సిబ్బందికి,గరిడేపల్లి సంఘబంధం కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి,గ్రామపంచాయతీలో పనిచేయుచున్న మహిళా సిబ్బందికి తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి ,ఉపాధి హామీ సిబ్బంది,సంఘ బంధం సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

**ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:**కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్లుగానే అధికారంలోకి రాగానే జీరో బిల్, 500కే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకుందని, ప్రజలు ప్రభుత్వ పథకాల పట్ల సంతోషంగా ఉన్నారని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఏర్గట్ల మండల కేంద్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కోటీ గా అమలు చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఇచ్చిన ఏర్గట్ల మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పథకాలు ప్రారంభించామని చెప్పారు.ఇప్పుడు జీరో బిల్,500కే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివ కుమార్,బ్లాక్ అధ్యక్షుడు గంగా ప్రసాద్,రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండల కేంద్రంలోని పాత గురడి రెడ్డి సంఘంలో కళ్యాణ లక్ష్మి షాదీ,ముబారక్ చెక్కులును నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. ఆర్.భూపతిరెడ్డి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం వల్ల పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు కూడా పక్కగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి తాసిల్దార్ బి.మాలతి, ధర్పల్లి మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, సిరికొండ మండల అధ్యక్షులు బాకారం రవి, ఇందల్వాయి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక రెడ్డి, ఇందల్వాయి ఎంపీపీ.రమేష్ నాయక్,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి మంత్రి పొన్నం

**దొంత సుధాకర్**

**సైదాపూర్, విశారభారతి:**మండలంలోని కొన్ని గ్రామాలను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని ఉదయం ఆరు గంటలకు ఎగ్లాస్పూర్, గుజ్జులపల్లి, బొమ్మకల్, గ్రామాలలోని శివాలయాలను దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు.



## మండల అధ్యక్షులుగా సైదులు యాదవ్

**అడ్డగూడూరు, విశాలభారతి:** మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన ననుబోతు సైదులు యాదవ్ అడ్డగూడూరు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులు కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు సైదులు యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులుగా నియమించిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి , మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్ రావు,తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య,తుంగతుర్తి కన్వీనర్ కాపు రవి,కూరాకుల వెంకటేశ్వర్లు కి,మాజీ అధ్యక్షులు కడియం సోమన్నకి సీనియర్ నాయకులకు మండల నాయకులకు నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన నాయకులంరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేకుంన్న బిజెపి పార్టీ కోసం కష్టపడ్డ తనను మండల పార్టీ అధ్యక్షులుగా నియమించడం తనకు ఎంతో గర్వకారణమని ఇది కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే సాధ్యమైతుందని తెలిపారు.





# బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ లు గల్లంతు అవుతాయి

**వనపర్తి, విశాల భారతి :**రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహించిన కొడంగల్ నియోజకవర్గంతో పాటుగా వనపర్తి నియోజకవర్గం అంతే అభివృద్ధి జరుగుతుందని పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీపంలో గల పాత కోట మైసమ్మ గర్భగుడిని పూర్వీకులు నిర్మించిన గుడిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవత అనుగ్రహం పొందారు. పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో ధీమా వ్యక్తం చేశారు. బిజెపి, బిఆర్ఎస్ పోటీ చేసే అభ్యర్థులకు డిపాజిట్ కూడా గల్లంతు అవుతాయని హితువు పలికారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తల సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మేఘరెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ప్రజల కోసం ప్రజల్లో కలిసి పనిచేయడానికి సంసిద్ధంగా ఉన్నారని, కొందరు వ్యక్తుల వల్ల కాంగ్రెస్ పార్టీలో చీలికలు దాపరిచాయన్నారు. ఈ సమావేశంలో తైలం లక్ష్మీనారాయణ, అవుల రాజేష్, హరి ప్రసాద్, కాజా మైనుద్దీన్, షమీం, ఆవుల జగదీష్ వెంకట్ రెడ్డి, జావేద్,సంతోష్ ఎండి జావేద్, సాయి కృష్ణ చెన్న హరిసురి తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలి..

**చిన్నమ్మ థామస్**

**వనపర్తి, విశాల భారతి:** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. గురువారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సఖి సెంటర్ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు వివిధ విభాగాల్లో ప్రతిభను ఘనపరిచిన ఆమె ఘనంగా సన్మానించింది. సఖి సెంటర్ పనిచేసిన కవిత (CA),శ్రావణి (కేస్ వర్కర్) జిల్లా కలెక్టర్ తేజస్ నంద దలాల్ పవర్ ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ.. మహిళలు సమాజానికి అంత మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కైలాస్ సత్యార్థి ర్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సిబ్బంది కోమ్మ చంద్రశేఖర్, అనకొండ రాజశేఖర్ , C.A కవిత, శ్రీలక్ష్మి, అరుణ, జ్యోతి, కేస్ వర్కర్స్ శ్రావణి ,మంజుల, రాధా ,అంజనమ్మ, పుష్ప ,జ్యోత్స్న, శేఖర్, నారాయణ, నరసింహ పాల్గొన్నారు.




# తప్పడు కేసులు పెట్టిన చరిత్ర ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిదే

**బాల్కొండ, విశాల భారతి:**ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పోలీసులపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంతకులను కాపాడిన చరిత్ర,అమాయకులను కేసులో ఇరికించి, రైతులపై తప్పుడు కేసులు పెట్టిన చరిత్ర ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిదని అన్నారు. ఒక హత్యకు పురిగొల్పిన వ్యక్తికి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మద్దతుగా మాట్లాడి చట్ట పరిధిలో తమ కర్తవ్యాలను నిర్వహించిన పోలీస్ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఒక అమాయక ఆడపిల్ల చావుకు కారణమైన అతని అనుచరుడు గంధం మహిపాల్ ను వెనకేసుకొచ్చి ఆడపిల్ల చావును కూడా కించపరచడం మంచి పరిణామం కాదని అన్నారు. స్వయంగా చనిపోయిన ఆమె మరణం వాంగ్మూలం ఇస్తే ప్రశాంత్ రెడ్డి పోలీసు అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేసి బెదిరించడం మంచిది కాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీపై మా నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ పై అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, పాలెపు నర్సయ్య, జక్కం అశోక్,కుందారపు శ్రీనివాస్, మహమ్మద్ యునిస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# హెల్ప్ డెస్క్ సద్వినియోగం చేసుకోవాలి

**తహసిల్దార్ ఆంజనేయులు**

**మునగాల, విశాలభారతి:** తహశీల్దార్ కార్యాలయంలో ధరణి దరఖాస్తు చేసుకునే రైతుల కొరకు సలహాలు సూచనల ఇచ్చుటకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ ఆంజనేయులు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధరణి పోర్టల్ లోని సమస్యలు ఏమి ఉన్న ధరణి హెల్ప్ డెస్క్ లో తెలుసుకోవాలని రైతులకు సూచించారు.

# అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు

**మహిళలు ఇంటర్ప్రెన్యూనర్ ద్వారా సంపదను సృష్టించాలి**




**వేములవాడ, విశాల భారతి:**వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాబార్డ్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమని ఉద్దేశించి నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందనికి టైలరింగ్, మగ్గం, కంప్యూటర్, ఎంబ్రాయిడరీ, వీటితో పాటు అడ్వాన్స్డ్ ఫ్యాషన్ డిజైన్ కూడా స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మంచి ఇంటర్ప్రెన్యూనర్లుగా సమాజంలో గుర్తింపు తెచ్చుకున్నప్పుడే ఆర్థిక అభివృద్ధి దిశగా మహిళలు ప్రయాణిస్తారని తెలిపారు. దీనితోపాటు ప్రస్తుతం అన్ని రంగాల్లో కూడా మహిళలు ముందంజలో ఉన్నారు. కొన్ని బ్యాంకులు కూడా మహిళల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్రవంతి,మంగ అనే మహిళలను వారు చేసిన సేవలకు వారు నడిపిస్తున్న బిజినెస్ ను నలుగురికి తెలియజేస్తూ వారికి మహిళా దినోత్సవం సందర్భంగా వారికి శాలువా,మేమంటుతో నాబార్డ్ ఏజీఎం మనోహర్ రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, ప్రతినిధులు అలేఖ్య, లత, 67మంది స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





# ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు చేస్తారు

**మందమర్రి టౌన్, విశాల భారతి:**సింగరేణి ఆధ్వర్యంలో పట్టణంలోని సిఐఆర్ క్లబ్ లో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ఏరియా జీఎం ఏ మనోహర్, సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు సవిత మనోహర్, సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి అడిషనల్ సిఎంఓ డాక్టర్ ఉషలు ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, వాటిని సమర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించి, అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు చేస్తారు. ఎక్కడ స్త్రీలు అగౌరవపరచబడతారో అక్కడ ఎంతటి గొప్ప సత్కార్యాలైన ఫలించలేదని మన సంస్కృతి తెలుపుతుందని అన్నారు. సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్య పిల్లలకై కాకుండా చుట్టుపక్కల గ్రామాల మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ వృత్తి శిక్షణ తరగతులను నిర్వహించడం, శిక్షణ పొందిన చాలా మంది మహిళలు సొంత యూనిట్లను ఏర్పాటు చేసుకొని, ఉపాధి పొందుతున్నారు. మహిళలను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుంది. ఈ సంస్థ ప్రత్యేక అతిథిగా ఐ అండ్ సిఎడి మాజీ డివై ఇంజనీర్ వై శారద ఆస్టార్ ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన సాంస్కృత ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, డివైపిఎం ఎండి ఏసిఎఫ్, జీఎం కార్యాలయ మహిళా సిబ్బంది, లేడీస్ క్లబ్, సేవా సమితి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

**వెంకటాపురం సర్కిల్ సీఐ బండార్ కుమార్**

వాజేడు, విశాలభారతి: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వెంకటాపురం సిఐ బండార్ కుమార్ నేతృత్వంలో పేరూరు ఎస్సై గొర్ల రమేష్ కవాతు నిర్వహించడం జరిగింది జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు అసాంఘిక శక్తులకు ఎవరు భయపడవద్దని ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎవరు కూడా ఓటును డబ్బుకు అమ్ముకోవద్దని ఆయన అన్నారు.




# మహిళలు అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలి

**అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:**మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక పరంగా అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,ఎం డీ పిల్లి రవి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వందఫీట్ల రోడ్డులో గల కార్యాలయం లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలను ఘనంగా సన్మానించారు. ఛైర్మన్ శ్రీధర్, ఎండీ రవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం, అన్నింటా సగంగా ఉన్నప్పుడే మహిళలు సాధికారత సాధించినట్లు అవుతుందని అన్నారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారని అన్నారు. లింగ సమానత్వం కోసం ఆవిష్కరణ సాంకేతికలు, లింగ సమానత్వం వైపు పురోగతి సాధించి అన్ని రంగాల్లో మహిళలు సమాన అవకాశాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర ఎస్టేట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కిషన్, సంతోష్, డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి సంజయ్ దాస్ గౌడ్ రాజీనామా



**చిట్యాల, విశాలభారతి:** తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగత 20 సంవత్సరాలకు పైగా బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకునిగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కి ముఖ్య అనుచరునిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సన్నిహితునిగా పేరున్న సంజయ్ దాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాల విషయంలో తీవ్ర అసంతృప్తికి గురై రాజీనామా చేస్తున్నానని తెలిపారు. 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ 10సం. లు ఉద్యమ సమయంలో అధికారంలో పార్టీ ఉన్న తనకు ఎటువంటి న్యాయం జరగలేదని. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక కేసులు నమోదయి జైలుకు పోయిన సీనియర్ ఉద్యమ నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు ఉన్న పార్టీలో సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. విద్యార్థి సంఘం నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం సుదీర్ఘ కాలం బీ ఆర్ఎస్ పార్టీలోనే కొనసాగానని నకిరేకల్ నియోజకవర్గంలో కనీసం ఉద్యమ మకారులకు గాని, పార్టీ సీనియర్ నాయకుల గాని పార్టీ సభ్యత్వాలు ఇవ్వలేదు పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదు. పార్టీ ఓడిపోయినాక కూడా ఇంకా నాయకుల్లో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు.




# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ పట్టణంలో హెచ్ ఆర్ ఫంక్షన్ హాల్ యందు మాజీ శాసన సభ్యులు శ్రీ మహా రెడ్డీ భూపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తలు, అభిమానులు మధ్య ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. కే సి ఆర్ అనేకపమైన అభివృద్ధి పనులు చేపట్టారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారు. కావున వాటన్నింటినీ ప్రజలోక్కి తిసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటిలు ,420 హామీలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చారన్నారు. కానీ గడిచిన మూడు నెలల కాలంలో ప్రజలకు చేసింది ఎంలేదన్నరు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకొని మనకు మొండి చెయ్యి చుపించిందన్నరు. రాబోవు పార్లమెంటరీ ఎన్నికల్లో మనం ముందు చూపుతో ప్రజలతో మమేకమై ఘన విజయం సాధించి కాంగ్రెస్ పార్టీని బొందపెట్టే ప్రయత్నంతో కార్యోన్ముఖులై సైన్యలగ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డీ భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మోతె, విశాలభారతి: గురువారం మండల పరిధిలోని బుర్కచెర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధన చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ పాత్రలలో పాల్గొన్నారు.విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బోధన చేసి తమలోని బోధన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాత్రలో అమూల్య, కలెక్టర్గా అనూష, డీఈవోగా బాలాజీ, ఎంఈఓ గా గౌతమి, హెడ్మాస్టర్ గా సూర్య తేజ, సర్పంచిగా నిఖిల్ వేశారు, ఉపాధ్యాయులుగా పల్లవి ,సహస్ర రితీష్, భార్గవి, మల్లీశ్వరి, మాన్విత బోధన చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల నోడల్ అధికారి బి ఎల్ఎన్ చారి, హెడ్మాస్టర్ ఏ వెంకన్న, ఉపాధ్యాయులు సింహాద్రి, రాము సురేష్, అరుణ, పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

**వాజేడు, విశాలభారతి:** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ నిషేధిత గంజాయి తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వాజేడు మండలం లోని జగన్నదపురం జంక్షన్ వద్ద వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు వారి సిబ్బంది తో వాహన తనికీలు నిర్వహిస్తుండగా బోపలపట్నం వైపు నుండి వెంకటాపురం వైపు వెళ్తున్న ఒక బస్సు CG 17 KR 2636 ఆపి తనికి చేయగా అందులో ఇద్దరు వ్యక్తులు పోలీస్ లను చూసి పారిపోవుటకి ప్రయత్నించగా, వారిని అదుపులోకి తీసుకొని వివరాలు అడగగా బోనగిరి సాయి కుమార్, తాటి రఘు అని తెలిపినారు. వారిని తనికి చేయగా, 0. 5 kg ల గంజాయి దొరికింది. ఈ ఇద్దరికీ గంజాయి త్రాగే అలవాటు ఉందని అది త్రాగుట ద్వారానే అందరూ స్నేహితులు అయ్యారని, తర్వాత సేవించడానికి గంజాయి కొద్ది రోజులుగా దొరకకపోవడం తో బీజాపూర్ కి ప్రైవేట్ బస్ లో వెళ్ళి అక్కడ గంజాయి కొనుక్కొని తిరిగి వస్తుండగా జగన్నాదపురం వై జక్షన్ వద్ద వీరిద్దరి ని పట్టు కోవడం జరిగింది. ఇట్టి వ్యక్తుల పై కేసు నమోదు చేసి వెంకటాపురం సీఐ బండార్ రవికుమార్ రిమాండ్ కు పంపించడం జరిగిందని వాజుడు ఎస్సై తెలిపారు.





# జర్నలిస్టు కప్ విజేతగా వెటర్నరీ, అగ్రికల్చర్ టీం

- ఉత్కంఠగా జరిగిన ఫైనల్
- బహుమతులు అందజేసిన డీఎస్పీ రవీందర్ రెడ్డి

**పినపాక, విశాలభారతి :** ప్రతి క్షణం ఉత్కంఠ, ప్రతి బంతి టెన్షన్ ఇది పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగిన తీరు. తుది పోరులో ఇరు జట్లు సమానంగా పరుగులు సాదించడంతో సూపర్ ఓవర్ విజేతను నిర్ణయించింది. గత నాలుగు రోజులుగా గోపాలరావు పేట గ్రామంలో నిర్వహించే జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ లో వెటర్నరీ , అగ్రికల్చర్ జట్టు విజేతగా నిలిచింది. గురు వారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో వెటర్నరీ డాక్టర్స్, అగ్రికల్చర్ వర్సెస్ బిటిపీఎస్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచిన వెటర్నరీ జట్టు వారు బ్యాటింగ్ ఎంచుకున్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన వెటర్నరీ జట్టు వారు నిర్ణిత పది ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 78 పరుగులు సాదించారు. 79 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ కి దిగిన బిటిపీఎస్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో 78 పరుగులు సాదించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అనంతరం సూపర్ ఓవర్ లో వెటర్నరీ, అగ్రికల్చర్ జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సిఐ టి. కరుణాకర్, ఎస్సై టి. వెంకటప్పయ్య. ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, బూరా శంకర్, కీసర సుధాకర్ రెడ్డి, మహేష్ రెడ్డి, సనప భరత్, బృహస్పతి, దిలీప్,కోటి, జగదీష్, నగేష్, విజయ్, సతీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను కొనసాగించాలి

**రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు**

**సూర్యా పేట, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎల్ ఆర్ ఎస్ కోసం అప్లికేషన్ చేసుకున్న వారికి మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ కట్టుకోవాలని ప్రభుత్వం కట్ ఆఫ్ డేటు నిర్ణయించడం సరి కాదన్నారు. ఒక్కోసారి సర్వర్లు కూడా సరిగా పని చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని నియమించి ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనీ అన్నారు. ఎల్ ఆర్ ఎస్ లో 2020సంవత్సరంలో ప్లాట్లకు 10000 రూపాయలు , వ్యవసాయ అగ్రికల్చర్ వెంచర్లకు ప్లాట్లకు గతంలో మీసేవ ద్వారా పదివేల రూపాయలు కట్టి ఉన్నా కానీ 10,000 కట్టింది ఎల్ ఆర్ ఎస్ తీసుకోవట్లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఎల్ ఆర్ ఎస్ కట్టిన ప్రతి ఒక్కరి కి రెగ్యులర్ చేసి ప్రొసీడింగ్స్ లెటర్స్ ఇవ్వడంతో పాటు 2021 22 లో కూడా అనధికార లేఔట్లకు ప్లాట్లకు దరఖాస్తు చేసుకునేందుకు కొత్తవారికి కూడా ఎల్ అర్ ఎస్ అప్లికేషన్ ఫీజు కట్టుకునేందుకు క్రమబద్ధకరించే అప్లికేషన్లకు నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారు దేవత కిషన్ నాయక్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చిల్పకుంట్ల,తాళ్ల సింగారం, యడవల్లి తో పాటు పలు ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరి పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, అనధికారులుగా పాత్రలను పోషించి వారి విధులను నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా నటించి విద్యార్థులు అనుభూతిని పొందారు. వారు వేసిన వేశాదారణలు చూపరులను ఆకట్టుకున్నాయి.చిల్పకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ సింగిల్ విండో చైర్మన్ బాణాల సత్యనారాయణ రెడ్డి,తమ సొంత ఖర్చులతో బహుమతులను అందజేయటాన్ని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ సోమయ్య,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎండి ఆజీమోద్దిన్ ,రేపాక లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆకతాయిలకు స్పెషల్ డ్రైవ్

**60 ఫీట్ రోడ్డు లో పోలీస్ స్పెషల్ డ్రైవ్**

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ లో కొంతమంది మోటర్ బైక్ పై స్పీడ్ గా వెళ్తూ శబ్దాలు చేస్తు స్కూల్, కాలేజ్ పిల్లలు వచ్చే సమయంలో అటుగా వెళ్తూ వారిని ఇబ్బందులు కలిగిస్తున్నారని పోలీసు వారి దృష్టికి రావడంతో గురువారం పట్టణ ఇన్స్పెక్టర్ జి.రాజశేఖర్ ఆదేశాల మేరకు పరీక్షలు జరిగే సమయంలో భయంకరమైన బైక్ శబ్దాలు చేస్తూ బైక్ పై వెళ్లే ఆకతాయిలను స్పెషల్ డ్రైవ్ చేసి పట్టుకున్నారు. పట్టణ పోలీసులు ఎవరైనా ఇబ్బందులు కలిగించిన బైక్ పై రాష్ డ్రైవింగ్ చేసిన బుల్లెట్ బైక్ ల పై శబ్దాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారి పై భారిగా చాలాన్ విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు పూర్ణ, మట్టయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వేముల
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చిట్యాల, విశాలభారతి:** గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో 10లక్షలు, వనిపాకల గ్రామంలో 10లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామాల అభివృద్ధి చెందితే ప్రజలు బాగుంటారని, ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది శూన్యమని అన్నారు. అసంపూర్తిగా ఉన్న ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువ పనులను పూర్తి చేయిస్తానని నీటిపారుదల సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో వట్టిమర్తి మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి,నర్రా మోహన్ రెడ్డి, సాగర్ల నరేష్,వనిపాకల మాజీ సర్పంచ్ లు మేడి లింగమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డికి సన్మానం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని స్థానిక ఏసిపి కార్యాలయంలో శివసేన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శివసేన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బాతురాజు వెంకటేష్ ఏసీపి పటోళ్ల మసూదన్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. తదనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆత్మీయుడిగా ఎక్కడ విధులు నిర్వహించిన ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను పరిష్కరించి శాంతిభద్రతలు కాపాడే పోలీసు మన చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డిని కొనియాడారు. గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహించి ఉత్తముడిగా పేరొందిన పటోళ్ల మధుసూదన్ రెడ్డి చౌటుప్పల్ ఏసిపి గా రావడం వలన ఈ ప్రాంతాల్లో శాంతి భద్రతలు మరింత మెరుగుపడతాయని సబ్బండ వర్గాలకు న్యాయం చేసే వ్యక్తిగా అందరి మన్ననలను పొందుతారని యువతి యువకులను రక్షక భటులుగా చాలామందిని తయారు చేసిన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ మరియు చౌటుప్పల్ నాయకులు బి నాగరాజు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులను తరిమికొడదాం..!



**పినపాక, విశాలభారతి:** మావోయిస్టులను తరిమికొడదాం ఆదివాసీ మహిళాభివృద్ధికి తోడ్పడదాం అంటూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య ఆదివాసీ సంఘం పేరిట పినపాక మండలం ఈ. బయ్యారం ,జానంపేట, పినపాక, దుగినేపల్లితో పాటు పలు పరిసరప్రాంతాల్లోని ప్రజలందరూ చూసి చదివి ఆలోచించాలి అంటూ ప్రజలందరికీ కనిపించేలాగా పోస్టర్లు కరపత్రాలు పడ్డాయి. దళంలో మహిళలతో వంట పని, బ్యాగులు మోత నాయకుల వ్యక్తిగత పనులకి బానిసలుగా చూసే పద్ధతి నుండి విముక్తికై పోరాడుదాం అని పోస్టర్లలో ముద్రించారు. విద్య, ఉద్యోగ, వ్యాపార అవకాశాలను వాడుకొని ప్రగతిని సాధిద్దాం, మహిళా రిజర్వేషన్ ఉపయోగించుకొని మనమే పాలకులుగా మారాలంటూ కరపత్రాన్ని ముద్రించి వాలోపోస్టర్లను విడుదల చేశారు. దీనిపై ఎక్కడ చూసినా ఉమ్మడి మండల వ్యాప్తంగా చర్చ నడుస్తుంది.



# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో సైన్స్ ఎక్సిబిషన్

**రామన్నపేట, విశాలభారతి:** రామన్నపేట మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రైమరీ విద్యార్థులచే గురువారం సైన్స్ ఎక్సిబిషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణం, జల వనరుల సంరక్షణ, వాతావరణ కాలుష్యం, ఖగోళ, జీవ, రసాయన ఎరువులు, భూసార పరిరక్షణ, కలుషిత ఆహారం, అడవుల పరిరక్షణ, ఆరోగ్య సమస్యలు తదితర అంశాలపై వినూత్న రీతిలో ప్రదర్శనలు నిర్వహించి సందర్శకులను ఆకట్టుకున్నారు. పాఠశాల తల్లిదండ్రులతో పాటు పలువురు ప్రముఖులు విద్యార్థుల ప్రదర్శనను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మణి, ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్, అస్మా, సుమయా, పూనమ్,లావణ్య, కరుణ, మమత, శ్రావణి, శ్వేత, సుచరిత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**నూతనకల్, విశాలభారతి:** మండల పరిధిలోని చిల్పకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తుగా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ బాణాల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించి సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం తన సొంత ఖర్చులతో ఉపాధ్యాయురాలతో పాటు అంగన్వాడి సిబ్బందిని సాల్వాలతో సన్మానం చేసి పుష్పగుచం ఇచ్చి ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాణాల సుదర్శన్ రెడ్డి , పెద్దింటి మోహన్ రెడ్డి, బాణాల మల్లారెడ్డి ,కూసు వెంకన్న ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజ్ ఆధ్వర్యంలో మాధవరెడ్డి వర్ధంతి



**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎలిమినేటి మాధవ రెడ్డి గారి 24వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాపూర్ గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న ఎలిమినేటి మాధవ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రామ నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు, మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్. ఈ సందర్భంగా దేప శ్యాంసుందర్ మాట్లాడుతూ స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి గారి ఆశయ సాధన కోసం ఎల్లప్పుడు కృషి చేస్తామని ఉమ్మడి నల్లగొండ జిల్లా కు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటు కొనియాడారు. ఈరోజు మా దండు మల్కాపూర్ గ్రామం ఇంత అభివృద్ధి పథంలో వుందంటే ఆనాడు ఆయన చేసిన కృషి వల్లనే అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి గారి అభిమానులు బుర్ర అయోధ్య గౌడ్, యం.డీ. సాధిక్ , జింక ముత్యం, మొగిలి రాజిరెడ్డి సిలువేరు భిక్షపతి, చందుపట్ల సాయి నేత, దౌడి లింగస్వామి, గుండ్ల లింగస్వామి, సత్యబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్**

**రామన్నపేట, విశాలభారతి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్ అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జి ఎస్ చందన ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రధమంగా విద్య ,వైద్యం లాంటి రంగాలలో అభివృద్ధి చెందాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడలకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణారెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శోభన్ బాబు, ఉయ్యాల హనుమంతు, డేవిడ్, జగత్, మామిడి వెంకట్ రెడ్డి, లింగయ్య, దినేష్, యాదయ్య ,శ్రవణ్ కుమార్, సత్తయ్య సూపర్డెంట్స్ గంగా భవాణి, మధులిక సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఎలిమినేటి మాధవరెడ్డి సేవలు మరువలేనివి

**చౌటుప్పల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి హన్ను గారి ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో ఉన్న ఎలిమినేటి మాదిరెడ్డి గారి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. తదనంతరం టిడిపి మండల అధ్యక్షులు హన్ను మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేలో హోం మంత్రిగా సినీమా టోగ్రఫీగా జైలు వైద్య ఆరోగ్య శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన నాయకుడు ఎలిమినేటి మాధవ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. ఆయన మంచితనానికి మారుపేరని వారు ముందుచూపుతోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు వాటర్ ట్యాంకులు పాఠశాలల భవనాలు హాస్పిటల్స్ ప్రభుత్వ కార్యాలయాలు రోడ్లను మారుమూల ప్రాంతాలలో వేయించి జిల్లాను అభివృద్ధిల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత ఎలిమినేటి మాధవ రెడ్డి ఆయన అన్నారు. కానీ ఆయనను కొంతమంది దుండగులు మందు పాత్రలు అమర్చి హతమార్చడం బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు పార్టీ కార్యదర్శి సిలువేరు నరసింహ, నాయకులు గుమ్మిడి అంజిరెడ్డి నల్ల పర్వతాలు మారగోని అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని జీఆర్ వివేకావాణి పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులువిద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సోమన్న ఆలయ కమిటీ చైర్మన్ గా రామకృష్ణ చార్యులు

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి మండల కేంద్రం లోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన చైర్మన్ గా రాయపర్తి మండలం కొలన్ పల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ చార్యులు నియమితులయ్యారు. అలాగే ఆలయ కమిటీ మెంబర్ గా రాయపర్తి మండలం మహబూబ్నగర్ గ్రామానికి చెందిన పెండ్లి మహేందర్ రెడ్డి నియామకమయ్యారు. ఈ క్రమంలో ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ కమిటీ కొత్త చైర్మన్ రామకృష్ణ చార్యులు మాట్లాడుతూ.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. కాగా కొత్త చైర్మన్ రామకృష్ణ చార్యులు , సభ్యుడు మహేందర్ రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి సన్మానించారు. తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, రాయపర్తి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, ఎనగందుల మురళి, ఐరెడ్డి ఎల్లారెడ్డి, బీరం వెంకట్ రెడ్డి, గజవల్లి రాజశేఖర్, రవి, ఉలంగల నరసయ్య, రామ, యాకూబ్, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


దోమల ఆవాసంగా పెద్ద చెరువు కాలువ
Main Edition Page 2 04 Mar 2024
https://epaper.vishalabharati.com/clip/28806



# విశాలభారతి ఎఫెక్ట్.. కదిలిన అధికారులు

**నూతనకల్, విశాలభారతి:** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామం మధ్య నుండి పెద్ద చెరువుకు వెళ్లే కాల్వ కంపచెట్లతో అల్లుకొని మట్టితో పేరకపోవడంతో నీరు నిలిచి దుర్గంధ వాసన వెదజల్లుతూ దోమల కావాసంగా ఏర్పడి గ్రామ ప్రజలు విష జ్వరాలకు గురవుతున్నారని, దోమల ఆవాసంగా పెద్ద చెరువు కాలువ అనే శీర్షికతో విశాలభారతి దినపత్రికలో ప్రచారమైన కథనానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రత్యేక అధికారి గుండురావు జెసిబి సహాయంతో కాలువ పూడిక తీపించి చెట్లను తొలగించారు. విశాలభారతి కథనానికి స్పందించి కాల్వ పూడిక తీయించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# ఉత్తమ ఏఎన్ఎం అవార్డు పొందిన కూరెళ్ళ రజిత

**రామన్నపేట, విశాలభారతి:** మండలంలోని మునిపంపుల గ్రామ పిహెచ్సి పరిధిలోని వెల్లంకి సబ్ సెంటర్ లో ఏఎన్ఎం గా పనిచేస్తున్న కూరెళ్ళ రజితకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఏఎన్ఎం అవార్డును గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణవేణి, సిడబ్ల్యూసి చైర్మన్ జయశ్రీ జిల్లా కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా మునిపంపుల పరిధిలోని ఏఎన్ఎంలు, డిఎం అండ్ హెచ్ ఓ, వైద్య సిబ్బంది, వెల్లంకి, సర్నెనిగూడెం గ్రామాల ఆశాలు, అంగన్వాడీలు, గ్రామ ప్రజలు రజితకు శుభాకాంక్షలు తెలిపారు.




# మోదీ ప్రభుత్వంపై పోరాడుదాం

**నూతనకల్, విశాలభారతి:** మోదీ ప్రభుత్వం పితృస్వామ్య భావజాలాన్ని బలోపేతం చేయడానికి వ్యతిరేకంగా మహిళలందరూ పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ పిలుపునిచ్చారు. నూతనకల్ లో మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వారోత్సవాలసందర్భంగా పి ఓ డబ్ల్యు అద్వర్యంలో ముగ్గుల పోటీలను గునుగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ జీవితాలను ఎంపిక చేసుకునే హక్కుపై పితృస్వామ్య సంకెళ్లు బలోపేతం చేసే మనువాద భావజాలాన్ని అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్రాలు ఆచరణాత్మక చర్యలు తీసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో 2024 సంవత్సరం మార్చి 8 "మహిళల నిర్ణయాధికారాన్ని కాలరాసే పితృస్వామ్య ఆధిపత్య భావజాలాన్ని మోడీ ప్రభుత్వం బలోపేతం చేయడానికి వ్యతిరేకంగా పోరాడుడాలని అన్నారు. రాజ్యాంగం లింగ, కుల మత, జాతి వివక్షత లేకుండా ఇచ్చిన సమాన హక్కుల ఆధారంగా స్త్రీలు అన్ని రంగాల్లో స్వేచ్ఛగా ఎదిగే హక్కు ఉందంటూ పోరాడి అనేక హక్కులను సాధించుకున్నారని దేవదాసి, సతీసహగమనం, బాల్యవాహాలు, లాంటి దురాచార సాంప్రదాయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు, మనువాద, మత చాందసాన్ని వెనక్కి నెట్టి లైంగిక వేధింపులు నిరోధక చట్టం, నిర్భయ లాంటి చట్టాలను సాధించుకున్నారని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ చట్టాలను సక్రమంగా అమలు జరుపకపోవడంతో నేరస్తులు బాహాటంగా తిరుగుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కంచర్ల నరసమ్మ, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు పులుసు సుజాత, గంట నాగయ్య, బొడ్డు శంకర్,కునుకుంట్ల సైదులు, దేశోజు మధు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది

## మందకృష్ణ మాదిగ

**బయ్యారం, విశాలభారతి:** మండల కేంద్రంలో స్థానిక శ్రీ కోదండరామ స్వామి ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంట శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా మాదిగలను పట్టించుకోలేదని, ఎస్సీ వర్గీకరణ చేస్తానని గతంలో అనేకసార్లు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మన చేత ఓట్లు వేయించుకొని మన నిర్ధాక్షణంగా మోసం చేశాయని అన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మనల్ని మనం మోసం చేసుకున్నట్లేనని, ఇప్పటికైనా మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఇన్చార్జ్ గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ వరంగల్ జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు కల్లెపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ, తడుముల విజయ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పల్లి అనిల్ కుమార్ మాదిగ బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి

**భద్రాచలం, విశాలభారతి:** పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని, అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక స్వచ్ఛంద సంస్థల రౌండ్ టేబుల్ సమావేశం గద్దం స్వామి అధ్యక్షతన సిపిఎం కార్యాలయం నందు జరిగింది. ముందుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు సమస్యలతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భద్రాచలంను తీవ్రంగా నష్టపరిచిందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా భద్రాచలం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. భద్రాచలం పట్టణాభివృద్ధికి సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామనిపిలుపునిచ్చారు. ఈనెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం రానున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణ సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లేందుకు అఖిలపక్ష బృందానికి అవకాశం కల్పించాలని వారు కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో రామాలయం అభివృద్ధి తోపాటు పట్టణ అభివృద్ధికి 1000 కోట్లు నిధులు ఇవ్వాలని, ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చొరవ చూపాలని, భద్రాచలం కేంద్రంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, గోదావరి ముంపు నుండి భద్రాచలానికి శాశ్వత ప్రాతిపదికన కరకట్ట నిర్మాణం చేపట్టాలని, రామాలయం ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని, భద్రాచలం గ్రామ పంచాయతీల మున్సిపాలిటీ స్పష్టత ఇవ్వాలని, పట్టణంలోని కూనవరం రోడ్డు చర్ల రోడ్డులో సెంట్రల్ లైటింగ్ను ఏర్పాటు చేయాలని, నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి కేటాయించాలని, పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైను మంజూరుకు కేంద్రం పై ఒత్తిడి తేవాలని తదితర డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ఆమోదించింది. ఈ రెండు టేబుల్ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరికల తిరుపతిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్బినేని శ్రీనివాస్, సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ, సిపిఐ ఎంఎల్ ప్రజాబంధ నాయకులు కొండా చరణ్, ఆదివాసీ సంఘం నాయకులు పూనెం వీరభద్రం,మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి:** మహిళా అభివృద్ధితోనే దేశ పురోగతిని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా తో కలిసి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజ సేవలో మహిళలు ముందు ఉండటం, ఓర్పు, సహనంతో కుటుంబాలను తీర్చిదిద్దుతారని మహిళలలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగతిలో ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, చివ్వెంల ఎంపీపీ కుమారి, మఠంపల్లి ఎంపీపీ పార్వతి, కోదాడ ఎంపీపీ మల్లెల రాణి, పెనపహాడ్ జడ్పీటీసి అనిత,కోదాడ జడ్పీటీసి మందాలపు కృష్ణ కుమారి,జడ్పీ డిప్యుటీ సీఈఓ శిరీష, ఎస్సీ వెల్ఫేర్ ఆపిసర్ లత తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే వేముల
- మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు పరిధిలో సిరి వెంచర్ నుండి ఎన్.హెచ్ 65 వరకు రూ.25.00 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్టోం వాటర్ డ్రెన్ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్యాల మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని అన్నారు. పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు. మున్సిపాలిటీ చైర్మన్ వెంకటరెడ్డి ప్రజల కష్టాలు బాధలను చూసి సమస్యల పరిష్కారం కోసం కృషి వచ్చేస్తున్నారని అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. వేసవికాలంలో నేటి సమస్య లేకుండా చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, అలాగే మునిసిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ కోసం నూతన బిల్డింగ్ విషయమై జిల్లా మంత్రి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లధనం దాచిపెడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ

**సూర్యాపేట, విశాలభారతి:** కార్పొరేట్ కంపెనీలు రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళల్లో గోప్యతను పాటించే ఎలక్ట్రోల్ బాండ్ల వివరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ వేలకోట్ల దుర్వినియోగానికి పాల్పడి నల్లధనాన్ని దాచిపెట్టేందుకు ఎస్బిఐ ని వాడుకుంటున్నాడని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఎఐసిసి,పిసిసి పిలుపుమేరకు ఎలక్టరోల్ బాండ్ల వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట మహా ధర్నా నిర్వహించి మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా సోనియాగాంధీ ఆర్టీఐ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఎలక్ట్రోల్ బాండ్ లకు ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న ఎస్బిఐ ని కార్పొరేట్ సంస్థల విరాళాలను ప్రజలకు చెప్పాలని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. మార్చి 6 వరకు వివరాలు తెలపాలని ఎస్బిఐని సుప్రీంకోర్టు ఆదేశించగా వివరాలు తెలుపకపోగా మళ్లీ గడువు కోరుతుందన్నారు. ఎలక్ట్రోల్ బాండ్ల ద్వారా వేలకోట్ల విరాళాలు వచ్చాయని దీనిపై కాంగ్రెస్ మొదటి నుంచి కొట్లాడుతుందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ జూన్ 30 వరకు ఎస్బిఐ తిరిగి గడువు కోరడం సరికాదన్నారు. సామాన్యుడికి రెండు లక్షలు అకౌంట్లో జమ అయితే ఐటీ నోటీసులు ఇచ్చే ఎస్బిఐ వేలకోట్ల అకౌంట్ల వివరాలను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మే 30 తర్వాత ఎన్నికలు వస్తాయి మనలను ఎవరు ఏమి చేయలేరని అనుకుంటున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్బిఐ అధికారులపై చర్యలు తప్పవన్నారు. వెంటనే ఎలక్ట్రోల్ బాండ్ల సమాచారాన్ని బహిర్గత పరచాలని మోడీ,ఎస్బిఐ దిగివచ్చే వరకు తమ పోరాటం ఆగదనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కెక్కిరేణి శ్రీనివాస్,ఆయా వార్డుల కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శ

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పుల పిచ్చయ్య(80)నిన్న మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి పిచ్చయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసారపు ధర్మారెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్,రెడ్డి రాజుల రమేష్, మాసంపల్లి మహేందర్,దావేర అనిల్,యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ తదితరులున్నారు.



# జర్నలిస్టుకు ఎలక్షన్ పాసులు ఇవ్వాలి

- రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి
- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన టీఎస్ జే ఏ నాయకులు

**సూర్యాపేట, విశాలభారతి:** రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వార్తల కవరేజీ కోసం వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎలక్షన్ పాసులు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరు యాదగిరి కోరారు.గురువారం అసోసియేషన్ నాయకులతో కలిసి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ చిన్న మీడియా పెద్ద మీడియా అని తేడా చూపకుండా ఎలక్షన్ వార్తలు కవర్ చేయడానికి వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టులకు ఎలక్షన్ పాసులు ఇచ్చి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్,ప్రచార కార్యదర్శి గట్టి గుండ్ల రాము,సూర్యాపేట నియోజకవర్గం పట్టణ సభ్యులు మామిడి రవి,దేశ గాని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మునగాల, విశాలభారతి:** మండల పరిధిలోని న్యూ ప్రజ్ఞ హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం పురోభివృద్ధి చెందుతున్నారు. ఈ సందర్భంగా మొదటి మహిళ వేషధారణలో ( ఫేమస్ ఉమెన్ ఇన్ ఇండియా ) స్వాతంత్ర సమరయోధులు ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, మొదటి ఐపీఎస్ కిరణ్ బేడీ, మొదటి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు, మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, మొదటి మహిళా డాక్టర్ ఆనంది భాయ్ గోపాల్, మొదటి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే, అతి చిన్న వయసులో నోబెల్ ప్రైజ్ పొందిన మలాల యూసఫ్ జాయ్, మొదటి మహిళ కూచిపూడి నాట్యకారిని సుధా చంద్రన్,



చెస్ క్రీడాకారులు పీవీ సింధు, సైనా నేహాల్, మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్, మొదటి మహిళా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తదితర మహిళల పాత్రలను పోషించి విద్యార్థులచే వారు దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. అనంతరము పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి మహిళా సిబ్బందిని వివిధ పాత్రలు పోషించిన విద్యార్థులను శాలువాతో ఘనంగా సత్కరించారు.



# బాబ్లీ ప్రాజెక్టు కోసం పోరాడి జైలుకు వెళ్లాను

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్స్ లో దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి మండల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ పార్టీలో లీడర్ గా ఎదిగినప్పుడే ప్రజలు మనల్ని గుర్తిస్తారని, బాబ్లీ ప్రాజెక్టు కోసం,నీళ్ల కోసం పోరాటం చేసి జైలుకు పోయినందుకే నేను ఎంపిగా గెలిచానని,న్యాయం కోసం పోరాడాలని,మీ కోసం నేనున్నానని,మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, మన ప్రభుత్వంలో ఎక్కడ చూసినా నీళ్ళు పుష్కలంగా ఉండేవని,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్షం వల్లే నీళ్ళు లేక రైతులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని,దేవాదుల ప్రాజెక్టు కోసమే ఇసుకను వాడుకున్నామని,నియోజక వర్గంలోనే మన ఊర్ల అవరాలకే ఇసుకను వాడుకున్నామని బయటికి ఎక్కడికి పంపలేదని,గుట్టను ఆన్లైన్ లో ఎవరు అప్లై చేసుకుంటే వారికి వస్తది కానీ రెండు సంవత్సరాలు వానకొండయ్య గుట్ట పనులను ఆపానని, పది సంవత్సరాలలో ఎంతో సేవ చేశానని,స్థలాలను కొని ఇండ్లను నిర్మించానని,ట్రస్ట్ ద్వారా వాటర్ ప్లాంట్ పెట్టించానని,మహిళలకు కుట్టు ట్రైనింగ్ ఇచ్చి మిషన్లను పంపిణీ చేశానని అన్నారు.





# కాంట్రాక్టు ప్రొఫెసర్స్ ను రెగ్యులర్ చేయాలి

**ప్రొ.హరగోపాల్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ కొరకు డాక్టర్ ఏ పరశురామ్ అధ్యక్షతన గురువారం యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్టు తెలంగాణ (UTACTS) వారి ఆధ్వర్యంలో మహాసదస్సును ఓయూలో నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి ప్రొ. హరగోపాల్ మాట్లాడుతూ అన్ని విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తూ ఇక ముందట కాంట్రాక్ట్ అనే వ్యవస్థను యూనివర్సిటీలో ఉంచకూడదన్నారు. కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగ భద్రత ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందని మరియు ఇది సామాజిక న్యాయం లో భాగం అన్నారు.ప్రొ. కోదండరాం మాట్లాడుతూ. ప్రభుత్వంతో మీ సమస్యను విన్నవించి మీకు న్యాయం జరిగేటట్టు చూస్తానని అన్నారు.ఈ సదస్సులో డాక్టర్ ఎం జితేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ డా. ప్రేమయ్య, పాలమూరు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ భూమయ్య మరియు చేగుంటి రవికుమార్, కేయు నుండి డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ చిర్రా రాజు, టియు నుండి డాక్టర్ వినీత పాండే మరియు డాక్టర్ రవికుమార్, యం జి యు నుండి డాక్టర్ శ్యాంసుందర్ మరియు డాక్టర్ తిరుపతి, జేఎన్టీయూ నుండి డాక్టర్ శివారెడ్డి మరియు డాక్టర్ సురేష్, జే ఎన్ ఎఫ్ ఏ యూ నుండి డాక్టర్ రామకృష్ణయ్య మరియు డాక్టర్ కాంతారెడ్డి, శాతవాహన యూనివర్సిటీ నుండి డాక్టర్ యశ్వంత్, టియు డాక్టర్ నారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి డాక్టర్ నాగరాజు, త్రిబుల్ ఐటీ బాసర నుండి డాక్టర్ శ్రీశైలం, ఉపేందర్ మరియు డాక్టర్ కృష్ణ కృష్ణ ప్రసాద్, ఈ సదస్సుకు టీ అట్ట అధ్యక్షులు డాక్టర్ రామేశ్వర్, తూటా ఓయూ ప్రెసిడెంట్ డాక్టర్ ఉపేందర్, ఓయూ క్యాప్ అధ్యక్షుడు డాక్టర్ ధర్మతేజ పాల్గొని ప్రసంగించారు.



# భవన నిర్మాణానికి నిధుల మంజూరుకై వినతి

**ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన పద్మశాలి సంఘం**

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీ కేంద్రంలో అధికారిక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను చిట్యాల పద్మశాలి కులస్తులు గురువారం మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పద్మశాలి కులస్తులకు చెందిన స్థలంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, మిర్యాల ప్రకాష్, పున్న పాండుజీ, జెల్ల సత్తయ్య, ఈపూరి యాదగిరి, మూడ వేణు, ఇనుగంటి కృష్ణయ్య, గంజి తులసి, మిర్యాల వెంకటేశ్వర్లు, గంజి అంజయ్య, మిర్యాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా విడుదల హర్షణీయం

**దేవరుప్పుల, విశాలభారతి:** ప్రొఫెసర్ సాయిబాబా విడుదల పట్ల ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు ఇప్ప పృధ్విరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సహా 6 మంది జర్నలిస్టులు, ఆదివాసులు, సామజిక వేత్తలపైన 2014 లో నమోదయిన కేసు అక్రమమని తేలడంతో ఈరోజు సాయిబాబా, ప్రశాంత్ రాహి, హేమ్ మిశ్రా తదితరులు జైలు నుండి విడుదల అవడం సంతోషకరం. 90 శాతం వికలాంగుడయిన ప్రొఫెసర్ సాయిబాబా, ఇతరులను మే 9, 2014 న భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం సాగించడానికి నేరపూరితమైన కుట్ర పన్నారనీ, ఆ ఉద్దేశ్యంతో ప్రజలను సమీకరించారనీ, మహారాష్ట్ర ప్రభుత్వాన్నీ, భారత ప్రభుత్వాన్నీ నేరపూరితమైన బలప్రయోగం ద్వారా కూలదోయడానికి ప్రయత్నించారనీ, తమ నేరపూరిత లక్ష్యాలను సాధించడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థ అయిన రెవల్యూషనరీ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఆర్ డి ఎఫ్) ల ద్వారా చట్టవ్యతిరేక కార్యకలాపాలు సాగించారనే తప్పుడు అభియోగాలు మోపి ఐదుగురు నిందితులకు యావజ్జీవ శిక్షలు, ఒక నిందితుడికి పది సంవత్సరాల శిక్ష వేశారు. ఆదివాసీ పాండు నరోటె జైలు అధికారుల నిర్లక్ష్యం వల్ల, అనారోగ్యం వల్ల రెండు నెలల కింద మరణించడం దుర్మార్గం. ఇది ముమ్మాటికీ రాజ్యం చేసిన హత్యగానే భావించాలి. ప్రొ. జి ఎన్ సాయిబాబా, ప్రశాంత్ రాహీ, హేమ్



మిశ్రా, మహేష్ టిర్కి, పాండు నరోటే, విజయ్ టిర్కిల మీద నడిచిన కేసు తప్పుల తడక అని, అవసరమైన అధికారిక అనుమతులు లేకుండానే కేసు నడిపారని, సాక్ష్యాధారాల సేకరణ సరిగా జరగలేదని, చూపిన భౌతిక, ఎలక్ట్రానిక్ సాక్ష్యాలు నేరాన్ని రుజువు చేసేవిగా లేవని, అందువల్ల అయిదుగురికి యావజ్జీవ శిక్షలు, ఒకరికి పది సంవత్సరాల శిక్ష విధిస్తూ గడ్చిరోలి సెషన్స్ జడ్జి ఇచ్చిన తీర్పు చెల్లదని, మొన్న బొంబాయి హైకోర్టు నాగపూర్ బెంచ్ కు చెందిన ద్విసభ్య ధర్మాసనం (జస్టిస్ వాల్మీకి ఎస్ ఎ మెనెజెస్, వినయ్ జోషి) వారి శిక్షను రద్దు చేస్తూ, వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది. పౌర హక్కుల కార్యకర్తలను, ప్రజా సంఘాల నాయకులను, మేధావులను, జర్నలిస్టులను, ప్రజాస్వామికవాదుల నోర్లు మూయడానికి మతోన్మాద బీజేపీ ప్రభుత్వం మావోయిస్టులతో లింకులను అంటగడుతుందని అన్నారు.



# కుటుంబానికి మహిళ బలమైన శక్తి

**కోదాడ, విశాలభారతి:** అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కమిషనర్ రమాదేవితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఆడ, మగా అనే వివక్ష చూపకుండా పెంచాలని అన్నారు. ఓర్పు, సహనం మహిళలకు వరం లాంటిది అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయతలు చూపి పిల్లలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, కమిషనర్, మున్సిపల్ మహిళ కౌన్సిలర్లను మహిళా పారిశుద్ధ్య కార్మికులు, ఆర్పీలు, మున్సిపల్ మహిళ ఉద్యోగులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లా ప్రసన్న లక్ష్మీ, తిపిరిశెట్టి సుశీల, మేదర లలిత, కట్టెబోయిన జ్యోతి, కర్రీ శివ, బెజవాడ శిరీష, కో ఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# చైల్డ్ కిట్ ని సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనేపురం గ్రామానికి చెందిన మల్లికంటి అనూష ,అనే గర్భిణీ పురిటి నొప్పులతో ఆసుపత్రి కి రావడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్ని రకాల పరీక్షలు చేసి, మొదటి కాన్పు సాధారణ ప్రసవం చేయడం జరిగింది. అనూష 3 కేజీ ల బరువు తో ఆడబిడ్డ జన్మనివ్వడం జరిగింది. డాక్టర్ రవి తల్లి బిడ్డలను పరీక్షించి 3 రోజుల తర్వాత 16 వస్తువులతో కూడిన కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ మానస, స్టాఫ్ నర్స్ సుందరి పాల్గొన్నారు.



# అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**పాల్వాయి శ్రవణ్ కుమార్**
**జిల్లా వ్యవసాయం అధికారి**

**శాలిగౌరారం ,విశాలభారతి:** ఎరువుల ,విత్తనాల కొరత సృష్టించిన, అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయం శాఖ ADA రామారావు నాయక్ హెచ్చరించారు. గురువారం అయన శాలిగౌరారం లోని పలు ఎరువుల షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రామారావు నాయక్ మాట్లాడుతూ షాపు యజమానులు ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలన్నారు.నిబంధనలు పాటించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలన్నారు. కొనుగోలు చేసిన రైతులు తప్పని సరిగా రశీదులు తీసుకోవాలన్నారు. వ్యాపారులు క్రమం తప్పకుండ లైసెన్స్ లను రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి సౌమ్య శృతి,AEO లు శ్రవణ్ కుమార్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

**భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్**
**జీవి రామ్ రెడ్డి**

**భద్రాచలం, విశాలభారతి:** హైదరాబాదులోని చందానగర్ లో రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన ఐదుగురు క్రీడాకారులు ఒక క్రీడాకారిని ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి తెలిపారు, మామిడి భూమికి 74 కేజీల విభాగంలో, ఎస్ భరత్ కుమార్ 59 కేజీల విభాగంలో, ఎం వంశీ 66 కేజీల విభాగంలో వి కాశి కుమార్ 74 కేజీల విభాగంలో, మహంతి వెంకటకృష్ణ జి ( సుధా జ్యువెలర్స్ అధినేత ) 74 కేజీల విభాగంలో, గాలి రామ్మోహన్రావు 105 కేజీలు విభాగంలో ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులను, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, డాక్టర్ నరసింహారెడ్డి, పట్టణంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, క్రీడా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు అభినందించడం జరిగింది.

# ఇష్టారాజ్యంగా సీసీ రోడ్డు నిర్మాణం

**కురవి, విశాలభారతి:** కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు పల్లెల అభివృద్దే ధ్యేయం పనిచేస్తుంటే తమ స్వార్థం ప్రయోజనాల కోసం గుత్తేదారులతో చేతులు కలిపి అధికారులు చెప్పిన వినకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అందుకు తట్టుపల్లి గ్రామమే నిదర్శనం. గ్రామ అభివృద్ధి కోసం గతంలో గ్రామసభలో ప్రజలు తీర్మానం మేరకు సిసి రోడ్డు మంజూరు అయింది. ఐతే అధికారులకు, గుత్తేదారులకు గ్రామ ప్రజలతో సంబంధం లేదటా.., గ్రామ పంచాయతీ ప్రజలు గ్రామీణ ఉపాధి హామీ కష్టం ఫలితంగా ఈజిఎస్ నిధుల నుండి గ్రామానికి, చివారు బాధ్యతండాకు సిసి రోడ్లు మంజూరయ్యాయి. ఐతే ఇదే అదునుగా అధికారులు, గుత్తేదారులు గ్రామ పంచాయతీ గ్రామసభలో తీర్మానం, "విడిసి" అనుమతి లేకుండానే ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపడుతున్నారు. అంతే కాదు గ్రామంలో చెట్ల సంరక్షణ కోసం వాడాల్సిన ట్యాంకర్ గుత్తేదారికి లీజుకు ఇచ్చారు. గ్రామంలో నీళ్లు పోయాక మొక్కలు ఎండుతున్నాయి. అంటే అధికారులు మొక్కల సంరక్షణ ట్యాంకర్ ని తమ స్వార్థం కోసం ఆశించి ఎంతకో అంతకు లీజుకు ఇస్తున్నారు. వచ్చిన డబ్బులు ట్రెజరీలో జమ చేయకుండా తమ చేతివాటానికి వాడుతున్నారు. ఇదేమిటని అడుగుతే మా ఇష్టం ఎవరికీ చెప్పుకుంటారో చొప్పుకోండి అంటూ అధికారులు అంటున్నారని గ్రామ ప్రజలు బహటంగానే ఆరోపిస్తున్నారు. సిసి రోడ్డు నిర్మాణం చేపట్టేటప్పు



డు అధికారి నాణ్యత పరిణామాలు చూసుకోవాల్సి ఉంటుంది. కానీ తట్టుపల్లి గ్రామంలో గుత్తేదారి అంతా నా ఇష్టం అన్నట్లుగా సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఇదేమిటని ప్రజలు అడుగుతే నా ఇష్టం అంటూ ప్రజలనే బెదిరింపులకు గురించేస్తున్నట్లు చెప్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మొక్కల సంరక్షణకు వాడాల్సిన జిపి ట్యాంకర్ తో పాటు చుట్టూ పక్కల ఉన్న జిపి ట్యాంకర్లు ని లీజ్ కు ఇవ్వడంపై ఎవరు ఆదేశాల మేరకు ఇచ్చారు. ఎంతకు ఇచ్చారు. అట్టి డబ్బులు ట్రెజరీలో జమ చేశారు లేదా సిసి రోడ్డు నిర్మాణం కోసం గ్రామ సభలో ఎవరు గుత్తేదారి పై ప్రజల తీర్మానం చేశారు. నాణ్యత పరిమానంపై క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యుత్ వెలుగుల్లో వీరభద్రస్వామి

**భక్తుల కొంగుబంగారం కురవి వీరన్న**

**కురవి, విశాలభారతి:** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబం గారంగా కురవి వీరభద్రస్వామి విలసిల్లుతున్నాడు. రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన శైవ పుణ్యక్షేత్ర మైన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో గురువారం అంకురార్పణతో కల్యాణ బ్రహోత్స వాలు ప్రారంభం కానున్నాయి. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహిం చనున్నారు. కాగా ఈనెల 7నుంచి 22వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. క్రీ.శ 850 ప్రాంతంలో వేంగి చాళుక్యుల సామంతు లైన రాష్ట్రకూటరాజు భీమరాజు కురవిని రాజధానికిగా చేసుకుని పాలించేవాడు. అప్పుడు వీరభద్రస్వామి ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. అనంతరం కాకతీయ తొలి స్వతంత్ర రాజైన ఒకటో బేతరాజు ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేసినట్లు శాస నాల ద్వారా తెలుస్తోంది. రెండో బేతరాజు కురవి పక్కనే పెద్ద తటాకం తవ్వించినట్లు చెబుతారు. కాకతీయ రాణి రుద్రమదేవి ఆలయా న్ని సందర్శించి ఏకశిల రాతిస్తంభ దీపాన్ని నిర్మించి నట్లు చరిత్ర చెబుతోంది. ఇప్పటికీ ఆలయంలో రాతి దీప స్తంభం దర్శనమిస్తుంది. తూర్పురాజగోపురం దాటి లోనికి రాగానే ఏకశిలపై నందీశ్వరుడు దర్శనమిస్తాడు. స్వామివా



రి ప్రాశస్త్యం సకల శక్తిమూర్తివరాల ప్రదాత అయిన వీరభద్రుడు పదమటముఖుడై దశహస్తుడై, త్రినేత్రుడై రౌత్రప రాక్రమాలతో విలసిల్లుతున్నాడు. భక్తులను ఆదుకునే భోళామూర్తిగా దర్శనమిస్తున్నాడు. క్షుద్రగణాలకు వీరభద్రుడంటే భయం. అందుకోసం ఆలయానికి భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు. దర్శించుకున్న భక్తులకు ఆయురారోగ్యాలను, సకలసంపదలను ఇస్తాడని నమ్మకం. స్వామివారికి ఎడమవైపు చతుర్భుజములు కలిగి ఉండి భద్రకాళీ అమ్మవారితో వెలసి ఉన్నాడు. స్వామివారికి ఇరువైపులా శివుడు దర్శనమిస్తాడు.

# తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం సహించరానిది

- ఆదివాసి మనోభావాలు దెబ్బతీయడమే
- కుంజా రమాదేవి ఆగ్రహం.

**భద్రాచలం, విశాలభారతి:** స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం ఆదివాసీలను కలసివేసిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షులు కుంజా రమాదేవి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆదివాసీలను కించపరిచే విధంగా తెల్ల వెంకటరావు దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం ఉందని కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణ నాయకత్వం ఇటువంటి అనాలోచిత విధానాలు సరైనవి కాదనిఆదివాసీల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ కార్యక్రమం ఉందని తక్షణమే కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణ పెత్తందారులు ఆదివాసి సమాజానికి క్షమాపణ చెప్పాలని లేకుంటే తగిన గుణపాఠం చెప్తామని ఆమె హెచ్చరించారు. ఆదివాసీలను రాజకీయంగా అనగదొక్కి ఆదివాసీల మనుగడను కాలరాస్తున్నారని చట్టాలను ఉల్లంఘిస్తూ రాజ్యమేలుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు నాటి



నుండి నేటి వరకు ఆదివాసీలను మంచిగా చేసుకొని కల్లబొల్లి మాటలు చెప్పి అభివృద్ధికి దూరం చేస్తున్నారని ఆమె తెలిపారు భద్రాచలంలో రోజురోజుకీ ఆధిపత్య కులాల ఆగడాలు పెట్రేగిపోతున్నాయని ఆదివాసి సమాజం గమనిస్తుందని ఎప్పటికైనా ఆదివాసుల తిరుగుబాటు ఉంటుందని ఆమె హెచ్చరించారు.



# 'కల్కి 2898 AD'ఇటలీలో సాంగ్ షూటింగ్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ క్రేజీ కాంబినేషన్ లో రూపొందుతున్న లార్జ్ దెన్ లైఫ్, ఫ్యుచరిస్ట్ సైన్స్ ఫిక్షన్ గ్లోబల్ ఫిల్మ్ 'కల్కి 2898 AD'. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించబోతుంది. తాజాగా చిత్ర యూనిట్ సాంగ్ షూటింగ్ కోసం ఇటలీ వెళ్ళింది. ప్రభాస్, నాగ్ అశ్విన్, దిశా పటానీ పాటు యూనిట్ అంతా కలసి దిగిన ఫోటోని ఈ సందర్భంగా మేకర్స్ షేర్ చేశారు. ఇటలీలోని అద్భుతమైన లోకేషన్స్ లో పాటని చాలా గ్రాండియర్ చిత్రీకరించనున్నారు. 'కల్కి 2898 AD' గత సంవత్సరం శాన్ డియాగో కామిక్‌కాన్‌లో సంచలనం సృష్టించింది. టీజర్ గ్లింప్స్ ప్రపంచవ్యాప్త ప్రశంసలను పొందింది. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'కల్కి 2898 AD' మైథాలజీ ఇన్స్పైర్డ్ ఫ్యుచరిస్ట్ సైన్స్ ఫిక్షన్ చిత్రంగా ప్రేక్షకులకు దృశ్య కావ్యాన్ని అందించబోతుంది. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మే 9, 2024న ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్ గా విడుదల కానుంది.

# సామ్ హై గ్లామర్ ట్రీట్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత.. గత కొన్ని నెలలుగా సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. కొన్నాళ్లుగా మయోసైటిస్ వ్యాధితో బాధపడుతున్న సామ్.. సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. అప్పటి నుంచి కూడా ఆధ్యాత్మిక యాత్రలతోపాటు జీవితాన్ని ఉల్లాసంగా గడిపేందుకు ఇంపార్టెన్స్ ఇస్తోంది. ఇటీవల మలేసియాలోని ఓ నీటి కొలనులో బికినీతో దిగిన ఫొటోలు పోస్ట్ చేసింది. అవి ఎంతటి వైరల్ అయ్యాయో తెలిసిందే. ఆ పిక్స్ కు గంటలోనే 15 లక్షల లైక్స్ రావడం విశేషం. తాజాగా తిరుపతి వెళ్లింది సమంత. ఇక మయోసైటిస్ నుంచి మెల్లగా కోలుకుంటూ ఈ మధ్యే ఇండస్ట్రీలోకి మళ్లీ ఎంట్రీ ఇచ్చింది. సిటాడెల్ వెబ్ సిరీస్ కోసం బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ తో కలిసి డబ్బింగ్ పూర్తి చేసింది. ఈ సిరీస్ 2024లోనే రిలీజ్ కానుంది. దీని తర్వాత మరో ప్రాజెక్ట్ కు ఇప్పటి వరకు కూడా సామ్ ఓకే చెప్పలేదు. తాజాగా ఫెమినా ఇండియా మ్యాగజైన్ పై దర్శనమిచ్చింది సమంత. ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా ఫెమినా మ్యాగజైన్.. సామ్ ఫొటోను పబ్లిష్ చేసింది. ఈ విషయాన్ని ఇన్ స్టాలో తెలిపింది. సమంత ఓ ప్రకృతి శక్తి.. ఏ మాయ చేశావేలో జెస్సీ పాత్ర నుంచి సిటాడెల్ సిరీస్ లో ఆమె రోల్ వరకు సమంత జర్నీ దేశంలోని మహిళలకు స్ఫూర్తినిస్తుందంటూ ఫెమినా ఇండియా సుదీర్ఘమైన ట్వీట్ చేసింది. ఇక సామ్ చివరగా రౌడీ హీరో విజయ్ దేవరకొండ తో ఖుషిలో అలరించింది. మహానటి మూవీ తర్వాత వీరిద్దరూ మరోసారి స్క్రీన్ షేర్ చేసుకున్నారు. గతేడాది సెప్టెంబర్ లో ఈ సినిమా రిలీజ్ అయింది. మరోవైపు, సమంత సిటాడెల్ సిరీస్ ప్రమోషన్స్ లో పాల్గొనేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం అందుతోంది. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ కు జోడీ సమంత హీరోయిన్ గా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే రాహుల్ తో సామ్ చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాహుల్.. నేషనల్ క్రష్ రష్మిక లీడ్ రోల్ లో ది గర్ల్ ఫ్రెండ్ మూవీని తెరకెక్కిస్తున్నారు. మరి సమంత కొత్త మూవీ ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.





# 'భీమా' నుంచి పవర్ ప్యాక్డ్ 'ది రేజ్ అఫ్ భీమా' విడుదల

మాచో హీరో గోపీచంద్ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా. ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్ గా నిర్మించారు. టీజర్, ట్రైలర్, పాటలు ఇలా సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ 'ది రేజ్ అఫ్ భీమా' ట్రాక్ ని విడుదల చేశారు. స్టార్ కంపోజర్ రవి బస్రూర్ పవర్ ప్యాక్డ్ ట్రాక్ గా స్వరపరిచారు. హై ఎనర్జిటిక్ బీట్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వున్నాయి. రవి బస్రూర్, సంతోష్ వెంకీ లిరిక్స్ అందించడంతో పాటు హై ఆక్టేన్ వోకల్స్ పాడారు. భీమా క్యారెక్టర్ పై చిత్రీకరించిన ఈ పాటలో హై పవర్డ్ అవతార్ లో అలరించారు గోపిచంద్. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. భీమా మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.



# అదిరేటి చీరలో క్యూట్ నిహారిక..

ప్రముఖ మెగా కాంపౌండ్ నుంచి తెలుగు సినిమా ఇండస్ట్రీలోకి ఎందరో హీరోలు వచ్చిన విషయం తెలిసిందే. కానీ అక్కడి నుంచి వచ్చిన ఏకైక హీరోయిన్ నిహారిక మాత్రమే. ఇటీవల తన భర్తతో డివోర్స్ తీసుకున్న నిహారిక.. కెరీర్ పరంగా జాగ్రత్తగా అడుగులేస్తోంది. సినీ ఇండస్ట్రీలో మెల్లమెల్లగా బిజీగా మారుతోంది. వెబ్ సిరీస్ లు, సినిమాలతో దూసుకెళ్తోంది మరోవైపు సోషల్ మీడియా లో యమా యాక్టివ్ గా ఉంటోంది నిహారిక కొణిదెల. రోజూ పిక్స్ తోపాటు అప్డేట్స్ ఇస్తుంటోంది. రకరకాల ఔట్ ఫిట్స్ లో సందడి చేస్తుంటుంది. ఫ్యాన్స్ తో ఎప్పుడూ టచ్ లోనే ఉంటోంది. పొట్టి డ్రెస్సులతో పాటు చీరల్లో అందాలు ఆరబోస్తుంటోంది. క్రమంగా ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. నవ్వుతూ కుర్రకారు మతులు పోగుడుతుంటోంది. తాజాగా బ్లూ కలర్ చీరలో పోజులిచ్చింది నిహారిక. శారీకి తగ్గట్టు డిజైనర్ బ్లౌజ్ ధరించింది. జడ ముందుకు వేసి కొంటెగా ఎక్స్ప్రెషన్స్ ఇచ్చింది. చెవులకు పెద్ద ఇయర్ రింగ్స్ పెట్టుకుని తన లుక్ ను సెట్ చేసుకుంది మెగా డాటర్. చిన్న బొట్టు పెట్టుకుని మినిమల్ మేకప్ లుక్ లో అందంగా నవ్వుతూ ఫిదా చేస్తోంది. ప్రస్తుతం నిహారిక కొత్త పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. మెగా డాటర్ సో క్యూట్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. నిహారిక నయా ఫొటోలపై ఫ్యాన్స్ లైకుల వర్షం కురిపిస్తున్నారు. నవ్వుతోనే మాయ చేస్తున్నావ్ గా అమ్మడు అంటూ కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం నిహారిక కోలీవుడ్ లో మద్రాస్ కారన్ మూవీ చేస్తోంది. ఆర్ డీ ఎక్స్ నటుడు షేన్ నిగమ్ సరసన నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది. ఇంతకముందు కూడా నిహారిక... తమిళంలో విజయ్ సేతుపతితో ఓ సినిమా చేసింది. ఇక తెలుగులో మంచు మనోజ్ నటిస్తున్న వాట్ ది ఫిష్ మూవీలో యాక్ట్ చేస్తోంది నిహారిక. కొద్దిరోజుల క్రితం మెగా డాటర్ బర్త్ డే సందర్భంగా ఆ సినిమా మేకర్స్ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతున్నట్లు సమాచారం. మరోవైపు, ప్రముఖ ఓటీటీ ఆహాలో లాంచ్ కాబోతున్న చెఫ్ మంత్ర సీజన్ 3కు హోస్ట్ గా వ్యవహరించనుంది. మొత్తానికి వచ్చిన అవకాశాలను అందుకుంటూ దూసుకుపోతోంది నిహారిక.

# గామి' సినిమాని థియేటర్స్‌లో ఎంజాయ్ చేద్దాం: హీరో అడివి శేష్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. హీరో అడివి శేష్ ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో అడివి శేష్ మాట్లాడుతూ..ఈ వేడుకలో భాగం కావడం చాలా ఆనందంగా వుంది. దినేష్ ప్రసాద్ ఎవరో తెలుసా? 2018 లో అన్నపూర్ణ స్టుడియోలో గూడచారి టెస్ట్ స్క్రీన్ చేస్తున్నాం. ఎవరో ఓ కుర్రోడు వచ్చి 'బాగా చేసినవ్' అని చెప్పి వెళ్ళిపోయాడు. ఎవడ్రా వీడు అనుకున్నా. ఆ రోజు కళ్ళజోడు పెట్టుకున్న దినేష్ ప్రసాద్.. ఈ రోజు సన్ గ్లాసెస్ పెట్టుకున్న విశ్వక్ సేన్. అద్భుతమైన ట్యాలెంట్ వున్న నటుడు విశ్వక్. పరిశ్రమలో నిజాయితీ గల నటుడు. తన నిజాయితీ గల మనసు కోసమే ఇక్కడికి వచ్చాను. గామి ట్రైలర్ గురించి అందరూ మాట్లాడారు. ట్రైలర్ చూసిన తర్వాత సినిమా చూడాలనిపించడమే కాదు, సినిమా హిట్ అవ్వాలని కూడా కోరుకునేలా వుంది. విద్యాధర్ ప్యాషన్ కి హ్యాట్సప్. నా కెరీర్ బిగినింగ్ లో కర్మ అనే సినిమాని చాలా కష్టపడి చేశాను. దానికి మంచి ఫ్లాట్ ఫాం సపోర్ట్ గా వస్తే బావుటుందని అనుకున్నాను. గామికి అలాంటి ఫ్లాట్ ఫాం యూవీ రూపంలో దొరికింది. నరేష్ మ్యూజిక్ చాలా బావుంది. చాందినీ కి అభినందనలు. మార్చి 8, శివరాత్రి రోజున సినిమా థియేటర్స్ వస్తోంది. అందరం థియేటర్స్ లో కలుద్దాం. గామి సినిమాని ఎంజాయ్ చేద్దాం. సెలబ్రేట్ చేద్దాం' అన్నారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఈ వేడుకు విచ్చేసిన శేష్ భాయ్, అజయ్ అన్న, హను రాఘపూడి గారు , అందరికీ పేరుపేరున ధన్యవాదాలు. దర్శకుడు విద్యాధర్ మాటల్లోని నిజాయితీని నమ్మాను. దాని ఫలితమే నా జీవితంలోకి గామి లాంటి సినిమా వుంది. జీవితంలో నేను కలసి అత్యంత నిజాయితీ గల వ్యక్తి విద్యాధర్. ఈ సినిమాతో విద్యా లాంటి స్నేహితుడిని సంపాదించుకున్నాను. డీవోపీ విశ్వనాథ్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. సినిమా విడుదల తర్వాత తన గురించి ప్రేక్షకులు చాలా గొప్పగా మాట్లాడుకుంటారు. ఒక మంచి సినిమా దాని లక్ష్యాన్ని అది చేరుకుంటుదనే నమ్మకంతో మొదలుపెట్టాం. విక్కీ అన్న ప్రాజెక్ట్ లోకి రావడంతో మా నమ్మకం నిజమైయింది. ఆయన రావడంతో సినిమా స్కేల్ పెరిగింది. నరేష్ చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సంగీతం కథలో లీనం చేస్తుంది. హారిక అద్భుతంగా నటించింది. సమద్ పాత్ర కూడా ఆకట్టుకుంటుంది. చాందినీ గ్రేట్ కోస్టార్. షూటింగ్ లో వాష్ రూమ్ యాక్సిస్ వుండపోవడం వలన తను ఉదయం నుంచి సాయంత్రం వరకూ నీరు తాగేది కాదు. తన డెడికేషన్ కి హ్యాట్సప్. ఆలోచనతో మొదలై మనసులో నిలిచిపోయే సినిమా ఇది. చాలా నిజాయితీగా చాలా రిస్క్ లు తీసుకున్నాం. అవన్నీ ఫలితాన్ని ఇచ్చాయి. దేవుడు కూడా చూశాడని భావిస్తున్నాను. లీప్ ఇయర్ లో ట్రైలర్ రిలీజ్ కావడం, మహాశివరాత్రికి సినిమా విడుదల కావడం మేము ప్లాన్ చేయలేదు. మా నిజాయితీకి ఎదో సూపర్ పవర్ యాడ్ అయ్యింది. ప్రేక్షకులకు గర్వపడే సినిమా అవుతుంది. రీకాల్ వాల్యు వుంటుంది. ఇంటికి వెళ్ళిన తర్వాత కూడా మిమ్మల్ని హాంట్ చేస్తుంది. మార్చి 8న థియేటర్స్ కి వచ్చేయండి. ఈ గామిని ప్రేక్షకులు గొప్ప గమ్యానికి చేరుస్తారని మా టీం అంతా నమ్ముతున్నాం''అన్నారు.

# 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' నుంచి లిరికల్ సాంగ్



రెంట్ కి డబ్బు లేదు.. స్నానానికి సబ్బు లేదు.. సాయంకాలం పబ్బులేదు.. అయినా తగ్గేది లేదు అని పాట పాడుకుంటున్నారు శ్రీనివాస్ రెడ్డి, సత్య, షకలక శంకర్. అసలు వారికి వచ్చిన బాధలేంటి? అనే విషయం తెలియాలంటే మాత్రం 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా చూడాల్సిందేనంటున్నారు చిత్ర సమర్పకుడు కోన వెంకట్, నిర్మాత ఎం.వి.వి.సత్యనారాయణ. అందాల నటి అంజలి 'గీతాంజలి' ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం "గీతాంజలి మళ్లీ వచ్చింది" చిత్రం మీద అందరి దృష్టి పడింది. ఈ చిత్రాన్ని MVV సినిమాస్‌తో కలిసి కోన ఫిల్మ్ కార్పొరేషన్‌పై కోన వెంకట్ నిర్మించారు. అంజలికి ఇది 50వ చిత్రం.దీంతో ఈ చిత్రం ఆమెకు ప్రత్యేకంగా మారింది. గీతాంజలికి సీక్వెల్‌గా రాబోతోన్న ఈ మూవీ కూడా అదే హారర్‌కామెడీ జానర్‌లో ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హారర్ కామెడీ జానర్‌లో భారీ బడ్జెట్ తో రూపొందిన 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రం ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంది. ఇటీవల విడుదలైన టీజర్ ఈ హారర్ థ్రిల్లర్ పై అంచనాలను పెంచింది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' చిత్రాన్ని ఏప్రిల్ 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. మూవీ ప్రమోషనల్ యాక్టివిటీస్ వినూత్నంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం మేకర్స్ ఈ సినిమా నుంచి 'రెంట్ కి డబ్బు లేదు..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ప్రవీణ్ లక్కరాజు సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ చిత్రంలోని 'రెంట్ కి డబ్బు లేదు..' అనే పాటను భాస్కరభట్ల రాశారు. రామ్ మిర్యాల పాడారు.

# 'లవ్ మీ ఇఫ్ యూ డేర్' కథ విన్నప్పుడు ఆర్య కథ విన్న ఫీలింగ్ కలిగింది

స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు



యంగ్ హీరో ఆశిష్, వైష్ణవి చైతన్య నటించిన చిత్రం 'లవ్ మీ'. ఇఫ్ యు డేర్ ఉప శీర్షిక. ఈ చిత్రాన్నిశిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిది నిర్మించారు. ఈ మూవీకి అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను గురువారం విడుదల చేశారు. గురు నానక్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ మాట్లాడుతూ.. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. 'ఆర్య సినిమాతో సుకుమార్‌ను ఇంట్రడ్యూస్ చేశాం. ఆర్య విన్నప్పుడు ఎలాంటి ఫీలింగ్ కలిగిందో.. 'లవ్ మీ ఇఫ్ యూ డేర్' కథ విన్నప్పుడు కూడా అలాంటి ఫీలింగ్ కలిగింది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ. ఇలాంటి పాయింట్‌తో ఇంత వరకు కథ రాలేదు. పీసీ శ్రీరామ్ గారి కెమెరా, కీరవాణి గారి సంగీతం ఈ సినిమాకు హైలెట్‌గా నిలుస్తాయి. త్వరలోనే పాటను రిలీజ్ చేయబోతోన్నాం. అది యూత్‌కు బాగా నచ్చేస్తుంది. ఈ చిత్రానికి హీరోయిన్ చాలా ముఖ్యం. బేబీ అప్పుడే సూపర్ హిట్ అయింది. వైష్ణవి దొరుకుతుందో లేదో అనుకున్నాం. స్క్రిప్ట్ విను నచ్చితేనే చేయ్ అని అన్నాను. మళ్లీ ఆఫీస్‌కు వచ్చి నాలుగు గంటలు స్క్రిప్ట్ చదివింది. వైష్ణవి లేకుంటే ఈ సినిమాను ఇంత ఎంజాయ్ చేసే వాళ్లం కాదు. ఫస్ట్ ఈవెంట్ ఇక్కడ చేశాం. సక్సెస్ మీట్‌ను కూడా ఇక్కడే నిర్వహిస్తాం' అని అన్నారు. డైరెక్టర్ అరుణ్ భీమవరపు మాట్లాడుతూ.. 'నేను మాట్లాడే దాని కన్నా నా సినిమా మాట్లాడాలని అనుకుంటున్నాను. నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చిన దిల్ రాజు గారికి థాంక్స్. థియేటర్‌కు రండి. మా సినిమాను చూడండి. ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.